సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
01 బుధవారం, మే 2024 పేజీలు: 08

## జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్‌ను పరిశీలించిన ఎన్నికల ప్రత్యేక వ్యయ పరిశీలకులు




కడప, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర ప్రత్యేక వ్యయపరిశీలకులు నీనా నిగం (రిటైర్డ్ ఐఆర్ఎస్) ఎన్నికల నిర్వహణ అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్‌ను పరిశీలించారు. సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు సంబంధించి పర్యవేక్షణ నిమిత్తం జిల్లాకు చేరుకున్న రాష్ట్ర ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనా నిగం. జిల్లా ఎన్నికల అధికారి వి.విజయ్ రామరాజు, జేసీ గణేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌లతో కలిసి మంగళవారం కలెక్టరేట్‌లోని జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్‌ను పరిశీలించారు. కంట్రోల్ రూమ్‌లోని అన్ని విభాగాల సిబ్బంది నిర్వహిస్తున్న విధులను వారు పరిశీలించారు. వారితో పాటు వ్యయ పరిశీలకులు రమేష్ భారతి కే.ఎస్, సత్యేంద్ర సింగ్ మెహరా, రాజేష్ కుమార్ మీనాలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల కంట్రోల్ రూమ్ ఇన్‌చార్జి, కడప నగర కమీషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్ ఎంసీసీ, ఎంసీఎంసి,

## మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తాం

### సిఎం జగన్‌మోహన్ రెడ్డి



పీలేరు. మేజర్‌న్యూస్ : తాను అధికారాన్ని చేపట్టిన తర్వాత మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తానని ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని అవ్వ, తాతలకు 3000 నుండి 3250 పెంచుకుంటూ పోతానని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తెలిపారు. మంగళవారం సాయంత్రం పీలేరు నియోజకవర్గంలోని మండల కేంద్రమైన కలికిరి క్రాస్ రోడ్డులో జరిగిన బహిరంగ సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ 14 సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడును ఓట్లు వేసి గెలిపించే పరిస్థితులు ఇప్పుడు లేవని ఆయన చెప్పినవి ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని. 0 వడ్డీ అన్నాడు బ్యాంకులో రైతులు తీసుకున్న రుణాలపై రుణమాఫీ అన్నాడు చేశాడా అని ప్రశ్నించారు. వారిని రోడ్డుపై పడేశాడు చెప్పింది ఒకటి కూడా హామీలు నెరవేర్చాడు. అర్హులైన ప్రతివారికి అందరికీ మూడు సెంట్లు జాగా ఇస్తానన్నాడు. ఇచ్చాడా, గర్భిణీ స్త్రీలకు సహాయం చేస్తానన్నాడు. చేశాడా, అవ్వ తాతలకు ఏ ఒక నెలలోనైనా పెన్షన్ ఇంటికి పంపించాడా, బాలికలకు సైకిల్ ఇప్పిస్తానన్నాడు, పొదుపు సంఘాలకు రుణమాఫీ అన్నాడు, చేనేత కార్మికులకు 10,000 ఇస్తానన్నాడు ఇచ్చాడా, అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ఓ ప్రతినెల 1వ తేదీ ఇచ్చే పెన్షన్లపై పంపిణీ చేయకుండా చేశాడు

## ఎన్డీఏతోనే మైనార్టీల అభివృద్ధి, సంక్షేమం..

**అభివృద్ధి కావాలంటే ఎన్డీఏ ను గెలిపించండి.**
**రాజంపేట పార్లమెంట్ కూటమి అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి.**
**టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరిపల్లి జయచంద్ర రెడ్డి**

బి. కొత్తకోట, మేజర్‌న్యూస్ : మైనార్టీలకు మంచి చేసేది ఎన్డీఏ కూటమే నని మాజీ సీఎం, రాజంపేట పార్లమెంట్ కూటమి అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరిపల్లి జయచంద్ర రెడ్డితో కలిసి బి. కొత్తకోట, పెద్దతిప్ప సముద్రం మండలాల్లో సార్వత్రిక ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బి. కొత్తకోటలోని షాదీ మహల్లో మైనార్టీలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం పట్ల మైనార్టీలకు ఉన్న అపోహలను, అనుమానాలను తొలగించేందుకు ఎన్డీఏ ప్రభుత్వం మైనార్టీ సంక్షేమానికి చేపడుతున్న వివిధ పథకాలను వివరించారు. మైనార్టీ సంక్షేమానికి అత్యధిక నిధులు కేటాయించిన ఘనత ఎన్డీఏ దేనన్నారు. తంబళ్లపల్లె నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే ఎన్డీఏ కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం బి. కొత్తకోటలోని బెంగళూరు రోడ్డు నుంచి జ్యోతి బస్టాండ్ వరకు కూటమి ఆధ్వర్యంలో భారీ ర్యాలీతోపాటు జ్యోతి బస్టాండ్‌లో బహిరంగ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలలో వైసిపి ప్రభుత్వం తంబళ్లపల్లి నియోజకవర్గంలో అరాచకాలు సృష్టించిందని ఆరోపించారు. ఇసుక మాఫియా, భూకబ్జాలు, దౌర్జన్యాలు, దాడులతో ప్రజలను భయభ్రాంతులను చేసి ప్రకృతి సంపదను వైసిపి నాయకులు దోచుకున్నారని దుయ్యబట్టారు. ఈ అరాచకాలను, అక్రమాలకు అడ్డుకట్ట వేసి అభివృద్ధికి బాటలు వేయాలంటే బిజెపి, జనసేన పార్టీల కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. తాను సీఎంగా ఉన్న సమయంలో తంబళ్లపల్లి నియోజకవర్గంకు ఎన్నో నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేశానన్నారు. తంబళ్లపల్లి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరిపల్లి జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ తంబళ్లపల్లి నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా అభివృద్ధి చేయాలని ఆకాంక్షతోనే తాను ఎన్నికలలో పోటీ చేస్తున్నానని, నాకు ఒకసారి అవకాశాన్ని ఇస్తే నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా అభివృద్ధి చేస్తానన్నారు. గత ఐదు సంవత్సరాలలో వైసిపి నాయకులు



నియోజకవర్గంలో కోట్లాది రూపాయల సంపదను దోచుకున్నారని ఆరోపించారు. నియోజకవర్గాన్ని బాగా అభివృద్ధి చేసుకోవడానికి రాష్ట్రంలో టిడిపి పార్టీ, కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వాన్ని రప్పించడానికి ఇక్కడ నుంచే భారీ మెజార్టీతో ఎన్డీఏ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పర్వీన్ తాజ్, బిజెపి నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి, సాయి లోకేష్, నియోజకవర్గ పోల్ కోఆర్డినేటర్ కుదుం శ్రీనివాసులు, టిడిపి మండల కన్వీనర్లు నారాయణస్వామి రెడ్డి, ఆనంద్ రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త మల్లికార్జున నాయుడు, మైనార్టీ నాయకులు ఎండి మస్తాన్, రియాజ్ అలీ ఖాన్, షాకీర్, సికిందర్, ఇమామ్ సాబ్, ఫాజిల్, జనసేన నాయకులు సాయినాథ్, కిరణ్, టిడిపి నాయకులు బంగారు వెంకటరమణ, సురేంద్ర యాదవ్, శ్రీనాథ్ రెడ్డి, మొటుకు శివ, కిట్టన్న, కుదుం రంజిత్ కుమార్, చాకన రాజా, ప్రకాష్, నాగరాజు, టిడిపి, బిజెపి, జనసేన, మైనార్టీ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమానికి ఎన్‌డిఏ పెద్ద పీట

### ఉమ్మడి మ్యానిఫెస్టో అద్భుతం - టిడిపి అసెంబ్లీ అభ్యర్థి మాధవి రెడ్డి



కడప అర్బన్, మేజర్‌న్యూస్: అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి ఎన్‌డిఏ పెద్ద పీట వేస్తుందని ఉమ్మడి మ్యానిఫెస్టో అద్భుతంగా ఉందని టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, అసెంబ్లీ అభ్యర్థి మాధవిలు అన్నారు మంగళవారం వారు నగరంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు రెడ్డి, మాధవి రెడ్డిలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి న్యాయం చేసేలా మేనిఫెస్టోని రూపొందించారని చెప్పారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో దగాపడిన ప్రతీ ఒక్కరికీ స్వాంతన ఇచ్చేలా కూటమి మ్యానిఫెస్టో ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ యువతీ యువకుల కలలను సాకారం చేసేలా మ్యానిఫెస్టో రూపొందించిన ఘనత కూటమి పార్టీలకే దక్కిందని చెప్పారు. తమ పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా తొలి సంతకం మెగా డీఎస్సీపై చేయనున్నారని తెలిపారు యువతకు ఉద్యోగాల కల్పన మాత్రమే కాకుండా నిరుద్యోగులకు భృతిని కూడా అందిస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాలకు ప్రజల నుంచి మంచి రెస్పాన్స్ ఉందని చెప్పారు 10 శాతం ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు అమలుకు తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని మ్యానిఫెస్టో ద్వారా మరోసారి చెప్పామని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రాయలసీమ లోని ప్రతీ ఇంటికీ ఉచిత కుళాయి కనెక్షన్ ఇచ్చి సీమ ప్రజల గోషను తీరుస్తామన్నారు డ్వాక్రా అక్కచెల్లెళ్లకు రూ.10 లక్షల వరకు వడ్డీలేని రుణాలు ఇస్తామని తెలిపారు.సముద్ర వేట విరామ సమయంలో మత్స్యకారులకు రూ.20 వేల ఆర్థిక సాయం అందించ దంతో పాటు బోటు మరమ్మతులకు

4లో

## ఏసీబీ వలకు చిక్కిన ట్రాన్స్‌కో ఏ.ఈ.



కురబలకోట, మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా, తంబళ్లపల్లె నియోజకవర్గం, కురబలకోట మండలం ట్రాన్స్ కో ఏఈ వెంకటరత్నం ఏసీబీ వలకు చిక్కారు. వివరాల్లోకి వెళితే మండలంలోని చింతపల్లికి చెందిన రైతు మధుకర్ రెడ్డి, రాజారెడ్డి, రఘునాథ్ రెడ్డిలు 2023 నవంబరులో రెండు ట్రాన్స్ఫార్మర్లకు దరఖాస్తు చేసుకున్నారు.రెండు ట్రాన్స్ఫార్మర్లకు రూ. 46 వేల రూపాయలు చలానా కట్టారు. అయితే ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయ దానికి ఏఈ వెంకటరత్నం రూ.35, 000 లంచం అడిగాడు.దీంతో రైతులు తాము అంత ఇచ్చుకోలేమని రూ.32, 000 ఇస్తామని చెప్పడంతో మంగళవారం మిట్స్ కళాశాల సమీపంలో ఓ కేఫ్ వద్ద రైతుల దగ్గర నుండి నగదు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడుగా పట్టుకున్నామని ఏసీబీ అధికారులు వెల్లడించారు.

## గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం



ములకలచెరువు, మేజర్ న్యూస్, ఏప్రిల్30: ములకల చెరువు మండలం లోని నాయన చెరువు పల్లి పంచాయతీలోనీ గ్రామాలలో మంగళవారం టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్ర రెడ్డి సతీమణి కల్పనా రెడ్డి ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా తంబళ్ల పల్లి నియోజకవర్గంలో రాబోయే ఎన్నికలు నేపథ్యంలో పొలాల్లో వ్యవసాయం చేస్తున్న రైతులను కూలీల పలకరించి వారికీ టీడీపీ ప్రవేశ పెట్టిన ఉమ్మడి మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాల్ని ప్రజలలోకి తీసుకెళ్లి వివరిస్తూ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి కి ఎమ్మెల్యేగా ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ఆమె కోరారు. గ్రామంలో వున్న ప్రతి కార్యకర్త తెలుగుదేశం,జనసేన, బీజేపీ పార్టీ గెలుపు లక్ష్యంగా పనిచేసి టిడిపి ఉమ్మడి అభ్యర్థి జయచంద్ర రెడ్డి కి సైకిల్ గుర్తుపై, ఎంపీ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి కి కమలం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి ఒక అవకాశం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో తంబళ్లపల్లి నియోజక వర్గ జనసేన ఇంచార్జ్ పోతుల సాయినాథ్, మండల కన్వీనర్ పాలగిరి సిద్దా, నాగిరెడ్డి, రెడ్డప్ప, మంత్రి.సునీత రెడ్డి, ఎం కుసుమ, పి.సుజాతమ్మ, సి.జానకి, డి.కిరణ్ మై, కె. లక్ష్మీ ప్రసన్న,సి.కేశవులు,సి.చెన్న కృష్ణ, కట్ట హరి. వి.సోము, విజయ్,అన్వర్ భాష, నన్నే సాబ్, మాలిక్,ప్రతాప్ నాయుడు, కుల్లయ్యప్ప ప్రతాప్, పటాన్ సైఫుల్ల, టిడిపి జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## సుగవాసి విజయానికి వడ్డెరులందరం కృషి చేస్తాం



రాజంపేట మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజక వర్గ తెలుగుదేశం అభ్యర్థి సుగువాసి బాలసుబ్రమణ్యం విజయానికి నియోజక వర్గం లోని వడ్డెరులందరం కృషి చేస్తామని నియోజకవర్గ వడ్డెర సంఘ అధ్యక్షులు బత్తుల చిన్నయ్య అన్నారు. మంగళవారం బత్తుల చిన్నయ్య నివాసం లో చిన్నయ్య వర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల అభినందన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బత్తల చిన్నయ్య మాట్లాడుతూ 2014 లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరి పార్టీ విజయానికి కృషి చేశానన్నారు. 2024 ఎన్నికలలో రాజంపేట తెలుగుదేశం అభ్యర్థి సుగువాసి బాలసుబ్రమణ్యం ఆహ్వానం మేరకు చిన్నయ్య నివాసం వద్ద 28వ తేదీ ఏర్పాటు చేసిన సమావేశంలో బత్తుల చిన్నయ్య ఆధ్వర్యంలో సుగవాసి సమక్షంలో తెలుగు దేశం పార్టీలో చిన్నయ్య వర్గీయులు చేరారు. 2024లో సుగవాసి విజయానికి నియోజకవర్గంలోని వడ్డెరులంతా కృషి చేస్తామన్నారు. తెలుగుదేశం పార్టీలో చేరిన నాయకులకు కార్యకర్తలకు అభినందనలు తెలియజేశారు.

## ప్రజా సంక్షేమం కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి



గాలివీడు, మేజర్ న్యూస్ ప్రజా సంక్షేమం కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తు కు ఓటు వేయాలని నియోజక వర్గ ఎమ్మెల్యే సోదరుడు గడికోట సుదీప్ రెడ్డి,మండల వైకాపా కన్వీనర్ యాదు భూషణ్ రెడ్డి అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని గాలి వీడు - 3 పరిధిలోని దానం రెడ్డి గారిపల్లి, జి బి వడ్డీ పల్లి,నడిం పల్లి,మూల పల్లి, ఈతోటి వండ్ల పల్లి,బిట్టిగారి పల్లి , పక్కిరా రెడ్డి గారిపల్లి లలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం చేశారు.వైయస్సార్ సీపీ ఎంపి అభ్యర్థి మిథున్ రెడ్డి , ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అభ్యర్థులను గెలిపిం చాలని అభ్యర్థించారు .అయా పల్లెల వాసులు వారికి ఘన స్వాగతం పల కారు..ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ వైయస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపిగా మిథున్ రెడ్డి, ఎమ్మెల్యేగా శ్రీకాంత్ రెడ్డిలను గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ పథకా లు కొనసాగా లంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని తెలియజేశారు. రెండు ఓట్లు కూడా ఫ్యాన్ గుర్తుకు వేసి ఎంపీ,ఎమ్మెల్యే అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల వైకాపా మైనార్టీ నాయకులు ఖాదర్ మొహియుద్దీన్, మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్య క్షుడు నాగ భూషణ్ రెడ్డి,పలు గ్రామాల సర్పంచులు ,ఎంపిటీసి సభ్యులు, ఆయా గ్రామాల వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యం

### సుగవాసి బాలసుబ్రమణ్యం



సిద్ధవటం , మేజర్ న్యూస్ సిద్ధవటం మండలం పలు గ్రామాల్లో రాజంపేట నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం ఎన్నికల ప్రచారం ముమ్మరంగా కొనసాగింది. ఉప్పరపల్లి , మాధవరం బొగ్గిడి వారి పల్లి గ్రామపంచాయతీలో పలు కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ సిద్ధవటం మండలంలో తెలుగుదేశం పార్టీలో చేరిన వారందరికీ రుణపడి ఉంటానని,గెలుపే లక్ష్యంగా అందరూ సమిష్టి కృషితో పని చేయాలని కార్యకర్తలను ఉద్దేశించి తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష హోదాలో ఉన్నప్పుడు ఒక ఛాన్స్ ఇవ్వండి అంటూ ముఖ్యమంత్రి అయ్యాక ప్రజలపై పెను భారం మోపి పేద బలహీన వర్గాల కుటుంబాలతో చెలగాటం ఆడుతున్నారని, బీసీల ప్రభుత్వం అని చెప్పుకుంటూ మోసం చేశారని, బీసీల పార్టీ తెలుగుదేశం పార్టీ అని చేనేత కుటుంబాలకు అన్ని విధాలుగా ఆదుకుంటామని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సుగువాసి బాలసుబ్రమణ్యం తమ్ముడు సుగవాసి జానకిరామ్ మాధవరం గ్రామపంచాయతీ మహబూబ్ నగర్ అలీ నగర్ లక్ష్మీ పురం ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైయస్సార్ పార్టీ అభ్యర్థుల మెజారిటీతో గెలిపించండి

### మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్: పులివెందుల నియోజక వర్గంలోని ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుకు ఓటు వేసి, వేయించి వైయస్సార్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మున్సిపల్ ఇంచార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఉదయం ఆయన పులివెందుల పట్టణం లో అహోబి లాపురంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భం గా ఓటర్లతో మాట్లాడుతూ వైఎస్ఆర్ పార్టీ అభ్యర్థులైన ఎమ్మెల్యేగా వైఎస్ జగన్మో హన్ రెడ్డిని ఎంపీగా వైఎస్ అవినాష్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.అభివృద్ధి అంటే ఏమిటో పేద ప్రజల సంక్షేమం అంటే ఏమిటో ప్రతిపక్ష పార్టీలకు తెలియదని అది కేవలం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కే తెలుసు అన్నారు. కాబట్టి మళ్ళీ వైకాపా ప్రభుత్వం వస్తేనే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వల్లేపు వరప్రసాద్, రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి,వైస్ చైర్మన్ హఫీజ్, జేసిఏలు పార్నపల్లి కిషోర్,చంద్రమౌళి, కోఆప్షన్ నెంబర్ చంద్రమౌళి, కౌన్సిలర్లు లక్ష్మీ భార్గవి, గంగా మహేశ్వర్ రెడ్డి, ఖాదర్ బాషా, దేవస్థాన మాజీ చైర్మన్ యారో వెంకటసుబ్బయ్య, వైకాపా నాయకులు కొంగనపల్లి మురళి కుమార్, పద్మనాభరెడ్డి, ఇరికిరెడ్డి వీరారెడ్డి, ఎరగుడి పాలెం డానియల్, తోటం శెట్టి హరి కృష్ణ,సిద్దయ్య,జయప్రకాష్, పసుపులేటి రవిశంకర్,డాక్టర్ సురేంద్ర, మహిళా నాయకురాలు రాజేశ్వరి,యువజన నాయకులు ప్రదీప్ కుమార్ రెడ్డి,సిద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అసురుల రాజ్యం అంతానికి 13 రోజులే

### కూటమి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి నల్లారి కిషోర్



పీలేరు మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా పీలేరు అసురుల రాజ్యం అంతం అవ్వడానికి 13 రోజులే మిగిలాయని కులం, మతం,ప్రాంతం చూడ కుండా కూటమి అభ్యర్థు లను గెలిపించు కొని అభివృద్ధిని చేసుకోవడానికి అవకాశం వచ్చిందని, తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ టీడీపీ, బిజెపి, జనసేన కూటమి పార్టీల ఎమ్మెల్లే అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. ఆయన పీలేరు మండలం దొడ్డిపల్లి పంచాయతీ లోని కొత్తపేట, ఎగువ పల్లి, కొండ్రెడ్డిగారిపల్లి, పెద్దిరెడ్డి గారిపల్లి, నాయుని వారిపల్లి పలు గ్రామాల్లో బాబు షూరిటీ-భవిషత్తు గ్యారంటీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయనకు ప్రజలు, మహిళలు అడుగడుగునా జనం నీరాజనం పలికారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కొలువులు నింపక,ఐటి కంపెనీలు నిలువక, పరిశ్రమలు రాక, యువతీయువకులకు ఉపాధి లేక ఐదేళ్ల జగన్ రెడ్డి పాలన లో నిరు ద్యోగులు ఆంధ్రప్రదేశ్ లోనే ప్రథమస్థానంలో నిలిచారని ఆవేదన వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ పథకాలకు మంచి స్పందన లభిస్తుం దని, ఉమ్మడి చిత్తూరు జిల్లాలో కూటమి అభ్యర్థులు 12ఎమ్మెల్లే సీట్లు కైవసం చేసుకోవడం ఖాయం అన్నారు.వైసీపీ నాయకులు చేస్తున్న ఆగడాలతో ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని వచ్చే ఎన్నికల్లో పెనుమార్పుతో చంద్రబాబు ముఖ్య మంత్రి కావడం తథ్యం అన్నారు.ఈ కార్యక్రమంలో నారె సతీష్ రెడ్డి,కోడి రామకృష్ణా రెడ్డి,నగరిమడుగు సుభాష్, కిషోర్ నాయుడు, సయ్యద్ బాష, సుబ్బయ్య,పాల రెడ్డెప్ప,చంద్రశేఖర్ నాయుడు, కొత్తపేట నాగరాజ, మెస్త్రీ నాగరాజ,జగడం శ్రీనాధ రెడ్డి, రోజా పూలు చంద్ర,చంగల్ రాయులు, శివ ప్రసాద్, బాల, సుదీర్, రామ కృష్ణ, నాగార్జున, ఆనంద స్వామి పాల్గొన్నారు.

## అరవ శ్రీధర్ గెలుపు కోసం కస్తూరి ప్రచారం



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ కూటమి బలపరిచిన జనసేన పార్టీ ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌ను గెలిపించడానికి మంగళవారం రైల్వేకోడూరు పట్టణంలోని బాలానగర్ ప్రాంతాల్లో రాష్ట్ర టిడిపి కార్యనిర్వహణ కార్యదర్శి సీనియర్ నాయకులు కస్తూరి విశ్వనాథ నాయుడు నుమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం తధ్యమన్నారు. వైసిపి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన దాడులు అరాచకాలు ప్రజా వ్యతిరేక విధానాలు తదితర అంశా లపై ప్రజలు విసుగు చెందారని తెలిపారు. కూటమి అధికారంలోకి రావడానికి ప్రజలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. కూటమి విడుదల చేసిన మేనిఫెస్టో ప్రజా ఉపయోగకరంగా ఉందని, వైసిపి విడుదల చేసిన మేనిఫెస్టో ప్రజలకు ఉపయోగకరంగా ఉండదని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందన్నారు. గాలేరు, నగరి, హంద్రీనీవా, తదితర ప్రాజెక్టులను తిరిగి చేపట్టలేదు అన్నారు. రైల్వే కోడూరు నియోజక వర్గం లో దీర్ఘకాలికమైన సమస్యలు నిలిచిపోయాయి అన్నారు. వైసిపి పార్టీ కార్యకర్తలు నాయకులు స్వార్థ ప్రయోజనాల కోసం పనిచేశారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా భూ కుంభకోణాలు ఇసుక దోపిడీ మద్యం దోపిడీ తదితరవి జరిగాయి అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నార్జాల హేమరాజ్, మైసూరు వారి పల్లి సర్పంచ్ కారుమంచి సంయుక్త, జనసేన పార్టీ ఎంపీటీసీ సభ్యుడు వరికుట్టి నాగరాజ, టిడిపి మండల అధ్యక్షుడు కొమ్మ శివ, మైనార్టీ నాయకులు పట్టాన్ మౌల భాష తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించండి

అట్లూరు, మేజర్ న్యూస్: త్వరలో రాష్ట్రంలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బద్వేల్ నియోజకవర్గం నుండి ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా బొజ్జ రోషన్న పోటీ చేస్తున్న సందర్భంగా ఆయనకు మద్దతుగా అట్లూరు మండలంలోని వరికుంట పంచాయతీలోని ఎస్సీ, ఎస్టీ కాలనీలలో ఆయనకు మద్దతుగా వరికుంట సర్పంచ్ రమణ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు ఇంటింటికి తిరుగుతూ ఎన్డీఏ కూటమి ప్రకటించినటువంటి మేనిఫెస్టోలోని సూపర్ 6 పథకాలను, మేనిఫెస్టోను వివరించుతూ కరపత్రాలు పంచుతూ బొజ్జ రోషన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు ఈ కార్యక్రమం లో అట్లూరు బిజెపి మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు వేణుగోపాల్ బిజెపి నాయకులు తిరుపాల్, నవీన్ , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## బిజెపి, వైకాపా రాహు, కేతువులు

### డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

వేంపల్లె మేజర్ న్యూస్: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని వైకాపా ప్రభుత్వం రాహు కేతువులుగా దాపురించాయని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం వేంపల్లెలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోడీ పాలనలో గతంలో ఎన్నడూ లేని స్థాయిలో నిరుద్యోగం పెరిగిందని, మణిపూర్ లో మానవ ఇతిహాసంలోనే కనీవినీ ఎరుగని విధంగా మారణ హోమం జరిగిందన్నారు. డబుల్ ఇంజన్ ట్రబుల్ ఇంజిన్ గా మారిందన్నారు. కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్‌కు స్వస్తి పలికిందన్నారు. దుగ్గరాజ పట్నం ఓడరేవును విస్మరించింది, పోలవరం ప్రశ్నార్థకరమైంది, విజయవాడ, విశాఖ మెట్రో రైలు ఊసే లేదు, విశాఖ రైల్వే జోన్ లేదు, విశాఖ ఉక్కు కర్మాగారాన్ని అమ్మకానికి పెట్టిందన్నారు, జగన్ పాలనలో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయింది, కేవలం నాలుగు సంవత్సరాలలో ఏడు లక్షల కోట్ల రూపాయలు అప్పు చేసి రాష్ట్రాన్ని రుణాంధ్రప్రదేశ్‌గా మారిందన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి, ప్రజల ధన,మాన ప్రాణాలకు రక్షణ లేదు, రౌడీలు రాజ్యమేలు తున్నారు, అరాచక ఆంధ్ర ప్రదేశ్ అయింది, ఆఫ్ఘనిస్తాన్లో తాలిబన్ల పాలనను మించి పోయిందన్నారు. మాట తప్పడం మడమ తిప్పడం దినచర్య అయింది, రైతులు రగిలిపోతున్నారు, మహిళలు, మందుబాబులు మండిపోతున్నారు, ఉద్యోగులు ఉడికిపోతున్నారు, యువత ఆగ్రహావేశాలతో ఉన్నారు, ఈ నేపథ్యంలో అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ అధికారం లోకి రావలసిన ఆవశ్యకత ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో ఆరు సూత్రాల కార్యక్రమం అమలవుతుందని తులసిరెడ్డి అన్నారు.

## జగన్ సభలో వడదెబ్బ తగిలి వ్యక్తి మృతి


ఊసుపల్లె అంకయ్య (ఫైల్)

ఖాజీపేట మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రచారంలో భాగంగా మేమంతా సిద్ధం ప్రచార సభ మంగళవారం మైదుకూరులో ఏర్పాటు చేయడంతో సభకు వెళ్లిన ఖాజీపేట మండలం కొత్త నెల్లూరు ఎస్సీ కాలనీకి చెందిన ఊసుపల్లె అంకయ్య (70) వడదెబ్బ తగిలి మృతి చెందాడు. వివరాల ప్రకారం మైదుకూరులో జరిగిన మేమంతా సిద్ధం ముఖ్యమంత్రి బహిరంగ సభకు వెళ్లిన ఊసుపల్లె అంకయ్య వడదెబ్బ తగిలి అస్వస్థతకు గురి కావడంతో స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించేందుకు ట్రాఫిక్ జామ్ ఎక్కువ కావడంతో అక్కడినుంచి ఖాజీపేటకు తీసుకురాగా ఖాజీపేట ప్రభుత్వ ఆసుపత్రి నందు సిబ్బంది ఎవరూ లేకపోవడంతో చెన్నూరుకు తరలించారు. మార్గమధ్యంలో మృతి చెందినట్లు బంధువులు తెలిపారు.

## సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

### ఇసి దినేష్ రెడ్డి



వేముల. మేజర్ న్యూస్: సిఎం జగన్ ప్రభుత్వం లోనే అన్ని వర్గాలకు న్యాయం జరిగింది అని,దేశం లో ఎక్కడ లేని విధంగా మహిళలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో, నామినేటెడ్ పోస్టుల లో 50% రిజర్వేషన్ కల్పించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిది అని ముఖ్యమంత్రి భామర్థి, ప్రముఖ వైద్యులు ఇసి దినేష్ రెడ్డి అన్నారు. ముందుగా వేముల జెడ్పీటీసీ కొకటం వెంకట బయపురెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. వేముల మండలంలోని మీదిపెంట్ల కోట,భూమయ్య గారిపల్లి గ్రామాల్లో మంగళవారం ప్రముఖ వైద్యులు ముఖ్యమంత్రి భామర్థి ఇసి దినేష్ రెడ్డి ఇంటి ఇంటి కి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరూ మరోసారి ఆశీర్వదించాలి అని అన్నారు. గ్రామలలో ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను ఓట్లు అడుగుతూ జగన్ మోహన్ రెడ్డి చేసిన మంచిని వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేసి ఫ్యాన్ గుర్తు కు వేటు వేసి మరోసారి ఎంఎల్ఏ గా జగన్ మోహన్ రెడ్డి నీ,ఎంపీ గా అవినాష్ రెడ్డి నీ అఖండ మెజారిటీ తో గెలిపించుకోవాలని, మరోసారి జగన్ మోహన్ రెడ్డి నీ ముఖ్యమంత్రి గా సంక్షేమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తు కే ఓటు వేసి బంగారు భవిష్యత్‌కు నాంది పలకాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## బొజ్జ రోషన్నను గెలిపించాలని ఇంటింటి ప్రచారం



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్ల మండలం ఎస్ వెంకట రామాపురం, రౌతుపల్లె, కాలనీల లో టిడిపి బిజెపి జనసేన ఉమ్మడి అభ్యర్థి అయిన బొజ్జ రోషన్నను గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో అన్ని వర్గాల అన్ని కులాల వారికి న్యాయం జరిగే విధంగా ఉందన్నారు. కావున ప్రతి ఒక్కరూ ఉమ్మడి అభ్యర్థి అయిన బొజ్జ రోషన్నకు ఓట్లు వేసి వేయించి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఉమ్మడి అభ్యర్థి బొజ్జ.రోశన్న తమ్ముడు బొజ్జ చిన్నయ్య, డి.రమేష్, మాజీ ఎంపిటిసి ఎస్. రవి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## డా.రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో పలు కుటుంబాలు ఎన్డీఏలో చేరిక



జమ్మలమడుగు మేజర్ న్యూస్ జమ్మలమడుగు మున్సిపాలిటి పరిధిలోని 3వ వార్డులో ఈరోజు ఉదయం బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ చదిపిరాళ్ళ రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో వార్డులోని పలువురు ముస్లిం మైనార్టీ సోదరులు, పలు కుటుంబాలు ఎన్డీఏ కూటమిలో పార్టీ కండువా కప్పు కున్నారు. సందర్భంగా డాక్టర్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ఈ సార్వత్రిక ఎన్నిక ల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల గెలుపు తథ్యమని ఎన్డీఏ గెలుపుతోనే రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అన్ని నియోజకవర్గాలు అభివృద్ధి చెందుతాయని ఆయన తెలిపారు. ఏ మేరకుజమ్మలమడుగు ఎమ్మెల్యేగా ఆదినారాయణ రెడ్డిని, కడప ఎంపీగా దేవగుడి భూపేష్ రెడ్డికి తమ విలువైన ఓట్లు వేసి వేయించి ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్త ఎన్డిఏ కూటమి అభ్యర్థుల గెలుపుకు సహకరించాలని రాజేష్ రెడ్డి కోరారు. ఈ మేరకు మహమ్మద్ కాకర్ల, మాబు, కె.అసన్, కె.హుసేన్ షా, మహమ్మద్ ఇసామ్, షేక్ బాషా, పుల్లయ్య, మునయ్య, బాషా, కె.సుభాన్, జి.చంద్ర, దస్తగిరి ఎన్డీఏ కూటమిలో చేరి పార్టీ కండువా కప్పుకోవడం జరిగింది.

## సీఎం జగన్ నోరు తెరిస్తే అన్ని అబద్ధాలే!

### విలేకరుల సమావేశంలో వివేక కుమార్తె డాక్టర్ సునీత

పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నోరు తెరిస్తే అన్ని అబద్ధాలే తప్ప ఏ ఒక్కటి కూడా నిజాలు లేవని మాజీ మంత్రి వైయస్ వివేకానందరెడ్డి కుమార్తె డాక్టర్ సునీత రెడ్డి ఆరోపిం చారు. మంగళవారం సాయంత్రం పులివెందుల లోని భాకరాపురంలోని తన నివాసం లో సునీత రెడ్డి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సునీత మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నోరు తెరిస్తే అన్ని అబద్ధాలే తప్ప ఒక్కటి కూడా నిజం ఉండదని ఆమె ఆరోపించారు. వివేకా హత్యలో ముద్దాయిగా ఉన్న కసుమూరు శ్రీనివాస్ రెడ్డి అనుమానాస్పస్థితిలో మృతి చెందడం, ఆయన రాసిన రెండు సూసైడ్ నోట్లలో హ్యాండ్ రైటింగ్ లో తేడాలు ఉన్నాయని ఫోరెన్సిక్ నివేదిక వెల్లడించాయని సునీత రెడ్డి తెలిపారు. కానీ ఇప్పటివరకు శ్రీనివాస్ రెడ్డి మృతి పై పోలీసులు ఎలాంటి స్థితి కనపరచకపోవడంలో ఆంతర్యమేమి టో సీఎం సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. 2021 నవంబర్ 18న దేవి రెడ్డి శివ శంకర్ రెడ్డి ని హైదరాబాదు లోని ఒక లాడ్జిలో సిబిఐ అరెస్ట్ చేసిందన్నారు. వివేకానందరెడ్డిని తెలుగుదేశం పార్టీ చంపి ఉంటే ముఖ్య మంత్రిగా నువ్వు ఎందుకు వారి పైన కేసులు నమోదు చేయలేదు. శంకర్ రెడ్డి అరెస్ట్ తర్వాత వివేక హత్య కేసులో నిందితునిగా సి.బి.ఐ వైయస్ అవినాష్ రెడ్డిని చార్జ్ సీటులో పొందుపరచడం, ఆ తర్వాత వైయస్ అవినాష్‌ను అరెస్ట్ చేయడానికి సిబిఐ బృందం కర్నూలు వెళ్లగా, అక్కడ అవినాష్‌ను సిబిఐ అరెస్ట్ చేయకుండా ఏపీ పోలీసులు, వైకాపా నాయకులు కార్యకర్తలు అడ్డుకోవడం జరిగిందన్నారు. సునీల్ యాదవ్ నాకు ఎవరో తెలియదు నాకు ఎలాంటి పరిచయాలు లేవని ముఖ్యమంత్రి చెప్పారని, కానీ సునీల్‌యాదవ్ కుటుంబ సభ్యుల తో కలిసి ఫోటోలు దిగిన ఫోటోలు ఆమె విలేకరుల సమా వేశంలో చూపించారు. భరత్ యాదవ్ అనే వ్యక్తికి ఎలా లైసెన్స్ రివాల్వర్ ఇచ్చారో పోలీసులు సమాధానం చెప్పాలన్నారు. ఈ ఎన్నికలు న్యాయానికి అన్యాయా నికి జరుగు తున్నాయని ప్రజలు న్యాయం వైపే ఉన్నారనిఅన్నారు. నిందితు లకు ఓటు వేయవద్దని కడప కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వైయస్ షర్మిలారెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. రేపు మాపో పదవి కోల్పోయే ప్రస్తేషన్లో జగన్ రెడ్డి ఉన్నాడని అన్నారు. ప్రజలు న్యాయం వైపు నిలబడి ఓట్లు వేయాలని ఆమె అభ్యర్థించారు.

## ఎన్డీఏ కూటమి విజయం చారిత్రాత్మక అవసరం

### రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్



నిమ్మనపల్లె,వేంపల్లె మేజర్ న్యూస్ : ఎన్డీఏ కూటమి విజయం చారిత్రాత్మక అవసరమని రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్.జె. వెంకటేష్ పేర్కొన్నారు. మంగళవారం నిమ్మనపల్లి మండలం,ముష్టూరు గ్రామ పంచా యతీలో ఉమ్మడి పార్టీల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా విజయం కోసం జోరుగా ప్రచారం సాగించారు.మంగళవారం వలసపల్లి, ఎర్రప్పగారి పల్లి, దిగువపల్లి, గౌనిగారి పల్లిలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఊరేగింపుగా పర్యటిస్తూ ఇంటింటికి తిరిగి మేనిఫెస్టోను వివరిస్తూ ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషాకు సైకిల్ గుర్తుకు,రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఎర్రప్పగారి పల్లిలో జరిగిన సమావేశంలో మాజీ జెడ్పీటిసి వెంకటకృష్ణ వైసీపీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆయనకు టిడిపి కండువా కప్పి పార్టీలోకి షాజహాన్ బాషా సాదరం గా ఆహ్వానించారు. కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి అర్.జె.వెంకటేష్,మాజీ సర్పంచ్ రమణ, అధ్యక్షులు రమణ, మండల పార్టీ అధ్యక్షులు రాజన్న, శ్రీపతి, మాజీ సర్పంచులు లక్ష్మన్న, రఫీ, గోపాలకృష్ణ,టెలిఫోన్ రెడ్డప్ప కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థులను గెలిపించండి



సింహాద్రిపురం. మేజర్ న్యూస్: పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండలంలోని బిదినంచెర్ల గ్రామంలో మంగళవారం పులివెందుల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) సోదరుడు మారెడ్డి జయ భరత్ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులకు ఏప్రిల్ 2024 నెల పెన్షన్ కూడా కలిపి ఇంటి వద్దే రూ.4000 రూపాయలు అందిస్తామని. దివ్యాంగులకు 6,000 రూపాయలు పెన్షన్ అందిస్తామని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ కూటమి అభ్యర్థులు పులివెందుల ఎమ్మెల్యే అభ్యర్థిగా మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి)ని, కడప పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా భూపేష్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో బిదినంచెర్ల టీడీపీ నాయకుడు క్లస్టర్ ఇంచార్జి రామిరెడ్డి ప్రకాష్ రెడ్డి, సింహాద్రిపురం మండల టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసిపి పాలనకు చరమ గీతం పాడండి



రామాపురం మేజర్ న్యూస్: రాష్ట్రంలో ఉన్న వైసిపి పాలనకు చరమ గీతం పాడాలని రాయచోటి బిజెపి సీనియర్ నాయకులు శివ గంగి రెడ్డి బృందం అన్నారు మంగళవారం వారు మండలం లోని గువ్వల చెరువు, కసి రెడ్డి గారి పల్లె గ్రామపంచాయతీలలో శివ శంకరాపురం కొత్తపల్లి,గువ్వల చెరువు కస్బా, గువ్వలచెరువు హరిజనవాడ,రెడ్డివారిపల్లి, కసిరెడ్డి గ కసి రెడ్డి గారి పల్లి కస్బా, కొత్త రోడ్డు, కమ్మపల్లి,హరిజనవాడ, గోపగుడి గ్రామపంచా యతీలోని గోపగుడి పల్లె కస్బా గాజులపేట నాగరాజుపల్లి కల్వనాయిని చెరువు. గ్రామ పంచాయతీ లోని మూలపల్లి యానాది కాలనీ లలో ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వైసీపీ ప్రభుత్వం తుంగలో తొక్కి మద్య నిషేధం చేస్తామని చెప్పి, వాడవాడలా ఏరులై పారించిందని మే 13న జరగనున్న ఎన్నికల్లో అసెంబ్లీ అభ్యర్థి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి గారికి ( సైకిల్ ) గుర్తు కి ఓటు వేసి మరియు రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి మాజీ ముఖ్యమంత్రి వర్యులు కిరణ్ కుమార్ రెడ్డికి (కమలం) గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని వారు ఓటర్లను కోరారు ఈ కార్యక్రమంలో రాయ చోటి భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తాం

మొదటి పేజీ తరువాయి

మీ బిడ్డగా అడుగుతున్నాను మళ్లీమా పార్టీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించండి. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన 6 పథకాలను నమ్మకండి అని ఆయన తెలిపారు. రాజంపేట ఎంపీఅభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పీలేరు శాసనసభ అభ్యర్థి చింతల రామచంద్రారెడ్డిలు ఉదార స్వభావులు సౌమ్యులు అని ఆయన కితాబు ఇచ్చారు. ఇది ఇలా ఉండగా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పై గాని ఎంపీ అభ్యర్థికిరణ్ కుమార్ రెడ్డి గాని ఎలాంటి ప్రస్తావన తేలేదు. చంద్రబాబు నాయుడులో జరిగిన సమావేశంలో పెద్దిరెడ్డి కుటుంబాన్ని గురించి తీవ్రంగా విమర్శించారు. అభ్యర్థులతోపాటు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థులు పాల్గొన్నారు. ఎవరు ఊహించని రీతిలో అభిమానులు ఓటర్లు కార్యకర్తలు నాయకులు హాజరయ్యారు.

## అన్ని వర్గాల సంక్షేమానికి ఎన్‌డిఏ పెద్ద పీట

మొదటి పేజీ తరువాయి

ఆర్థికసాయం అందించేందుకు పార్టీ కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు జగన్ మోహన్ రెడ్డి తీసుకుని వచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేస్తామని. ఇది ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ కాదు, జగన్ రెడ్డి ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ అని ఎద్దేవా చేశారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌ను స్థాపించేందుకు రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి రూ. 25 లక్షల ఆరోగ్య బీమాను తీసుకవస్తామని తెలిపారు.

## వైసీపీలో చేరిన జనసైనికులు



చెన్నూరు, మేజర్‌న్యూస్ : మండలంలోని అరుంధతి నగర్ కు చెందిన జనసేన పార్టీకి నాయకులు కార్యకర్తలు మంగళవారం కమలాపురం శాసన సభ అభ్యర్థి పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి నివాసంలో స్థానిక జనసేన నాయకులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో జనసేన పార్టీ నుంచి పలువురు నాయకులు, కార్యకర్తలు వైసీపీలో చేరారు. వారందరికీ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పి.రవీంద్రనాథ్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమంతోపాటు రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తిరిగి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జరుగనున్న ఎన్నికల్లో ప్రజలు వైసీపీకి ఓటు వేసి తిరిగి ముఖ్యమంత్రిగా జగనన్నను చేసేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మా రాజేంద్రప్రసాద్ రెడ్డి,ఎంపిపి చీర్ల సురేష్ యాదవ్, యువనాయకులు పెడబల్లే ప్రదీప్ రెడ్డి,నిత్యపూజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటమిలో 30 కుటుంబాలు చేరిక



జమ్మలమడుగు మేజర్ న్యూస్ : జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు సంబంధించిన 30 కుటుంబాలు ఎన్డీఏ కూటమి పార్టీలో చేరినట్లు మాజీ ఎమ్మెల్సీ శివనాథరెడ్డి చదివిరాళ్ల రాజేష్ రెడ్డి అన్నారు మంగళవారం సాయంత్రం జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని 11 వార్డు నేతాజీ నగర్ కు చెందిన 30 కుటుంబాల వారికి కండువా కప్పి ఎన్డీఏ కూటమిలోకి ఆహ్వానించిన ఎక్స్ ఎమ్మెల్సీ శివనాద్ రెడ్డి చదిపిరాళ్ళ రాజేష్ రెడ్డి . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటు వేసి ఆదినారాయణ రెడ్డిని ఎమ్మెల్యేగా, సైకిల్ గుర్తుకు ఓటు వేసి పార్లమెంట్ అభ్యర్థిగా భూపేష్ సుబ్బరామి రెడ్డిని గెలిపించాలని కోరారు. చంద్రబాబు విడుదల చేసిన మేనిఫెస్టో ప్రకారం అన్ని రకాలుగా ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరుగుతుందని వారన్నారు

# మరోమారు సిఎం వైఎస్ జగనే

### ఎంపి, వైఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి



చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్ : మూడో సారి గెలుపు తమదేనని మళ్లి సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డేనని కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే అభ్యర్థి పి. రవీంద్రనాథ్ రెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక చింతకొమ్మదిన్నె మండలంలో భారీగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ముందుగా ఊటుకూరు సర్కిల్ నుంచి మండల కేంద్రమైన సికె దిన్నె వరకు ర్యాలీ చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే, ప్రతి గడపకూ చేరాలంటే తమను మూడో సారి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు ముఖ్య మంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కావాలని కోరారు అందుకు ప్రజల సహకారం అవసరమని చెప్పారు. కాంగ్రెస్ తోక పార్టీ టిడిపి అధినేత చంద్రబాబు మాయ మాటలతో ప్రజలు మోసపోవద్దని హితవు పలికారు. గత 14 సంవత్సరాలు అపద్దాలతో కాలం గడిపారని విమర్శించారు ఏరు దాటేంతవరకు ఏటి మల్లన్న ఏరు దాటాక బోడి మల్లన్న అన్న చందంగా చంద్రబాబు తీరు ఉంటుందని చెప్పారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే మిమ్మల్ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఇందులో సికె దిన్నె జెడ్పీటీసీ సభ్యులు నరేన్ రామాంజుల రెడ్డి, డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ గూడా ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వీర శివారెడ్డి కుమారుడు అనిల్ కుమార్ రెడ్డి, 16వ డివిజన్ వైసిపి ఇన్చార్జి నాగిరెడ్డి ప్రసాద్ రెడ్డి,17 వ డివిజన్ కార్పొరేటర్ గుత్తి రెడ్డి చంద్రహాసరెడ్డి, 47 వేల డివిజన్ కార్పొరేటర్ గుత్తి రెడ్డి శ్రీనివాసులరెడ్డి, ఎంపిపి చంద్ర శేఖర్, కళా యాదవ్, సర్పంచులు, గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పాలనను ఆశీర్వదించండి

### వైఎస్ భారతి, వైఎస్ సమత



వేంపల్లె మేజర్‌న్యూస్: అభివృద్ధి, సంక్షేమ పాలనను అందించిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సతీమణి వైఎస్ భారతి, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సతీమణి వైఎస్ సమత లు ప్రజలను అభ్యర్థించారు. మంగళవారం ఉదయం స్థానిక పిరమిడ్ నగర్, రెడ్డినగర్, ఉషాకిరణ్ హైస్కూల్, చైతన్య హైస్కూల్ తదితర ప్రాంతాల్లో స్థానిక నాయకులతో కలిసి వారు విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించారు. అలాగే సాయంత్రం క్రిస్టియన్ కాలనీ, దళితవాడ తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ప్రతి ఇంటి గడపకు వెళ్లి ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనపై ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించారు. మళ్లీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వస్తే మరింత అభివృద్ధి, సంక్షేమం దిశగా అడుగులు వేస్తోందన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్‌సిపి పులివెందుల ఎమ్మెల్యే అభ్యర్థి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డి లకు అత్యధిక మెజార్టీ వచ్చేలా ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్ ఎస్వీ సతీష్ కుమార్ రెడ్డి, జడ్పీటీసీ ఎమ్. రవికుమార్ రెడ్డి, మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, జేసిఎస్ కన్వీనర్ ఆర్.శ్రీనివాసులు, ఎంపిపి ఎన్.లక్ష్మిగాయిత్రీ, సివిల్ సప్లయ్ సంస్థ డైరెక్టర్ షబ్బీర్ వలీ, హజ్ కమిటీ డైరెక్టర్ మునీర్, ఏపిఎండిసి డైరెక్టర్ సల్మా, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం అధ్యక్షుడు కె.రవిశంకర్ గౌడ్, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జగనన్న ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించండి : ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు నవరత్నాల సంక్షేమ పథకాలు అందిపుచ్చుకున్న ప్రతి ఒక్క లబ్ధిదారుడు మరో మారు జగనన్న ప్రభుత్వం వచ్చేందుకు సహకరించి ఆదరించాలని జమ్మలమడుగు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జమ్మలమడుగు నియోజక వర్గంలోని పెద్దముడియం మండలం సుద్దపల్లి గ్రామంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు గ్రామ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారంలోతిరుగుతూ ప్రతి ఒక్కరిని ఆత్మీయంగా పలకరించారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో వైయస్సార్ పార్టీని మరోమారు ఆదరించాలని జగనన్న ప్రభుత్వం వస్తేనే ఆ రాష్ట్రం అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందని ఓటర్లకు సూచించారు. ఈ సందర్భంగా జగనన్న ప్రభుత్వం చేసిన అభివృద్ధిని తెలియచేస్తూ ఎమ్మెల్యే అభ్యర్థిగా 2వ సారి జగనన్న అవకాశం కల్పించారని మీకు మరింత సేవ చేయడానికి ముందుకు వచ్చానని ప్రతి ఒక్కరు నాకు మరియు ఎంపీ అభ్యర్థి అవినాష్ రెడ్డికు ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఎం జగన్ బామ్మర్ది రామ్ రెడ్డి, వైసీపీ నాయకులు డాక్టర్ ఆగష్టియన్ రాజు, మంచాల పుష్పరాజు, గురివిరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజారంజక పాలనకు నిదర్శనం మేనిఫెస్టో

### జనసేన కోఆర్డినేటర్ నల్లంశెట్టి నాగార్జున



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల మేనిఫెస్టో ప్రజారంజక పాలనకు నిదర్శనమని జమ్మలమడుగు జనసేన పార్టీ కోఆర్డినేటర్ నల్లంశెట్టి నాగార్జున తెలిపారు. మంగళవారం సాయంత్రం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం మూడు పార్టీలు కలిసి మేనిఫెస్టో విడుదల చేశాయన్నారు. మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ప్రజా రాజధానిని నిర్మించి ఆంధ్ర ప్రదేశ్ గౌరవాన్ని నిలబెట్టేందుకు కంకణం కట్టుకున్నారన్నారు. పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు పెట్టుబడులను ఆకర్షించేలా ఆ చర్యలు చేపడతారన్నారు. పర్యాటకం అభివృద్ధి చెందితే రాష్ట్రానికి ఆదాయం వస్తుందని భావించి అందుకు తగ్గ ప్రణాళికలు సన్నద్ధం చేయడం జరిగిందన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్, ఉత్తరాంధ్ర అభివృద్ధి, రాయలసీమ అభివృద్ధి వంటి అంశాలతో పాటు పంచాయతీరాజ్ డిక్లరేషన్కు ప్రాముఖ్యత ఇవ్వడం జరిగిందన్నారు. అక్రిడేషన్ కలిగిన ప్రతి జర్నలిస్టుకు ఉచిత నివాస స్థలం కల్పించేలా మేనిఫెస్టోలో రూపొందించారన్నారు. న్యాయవాదులకు, అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేకూర్చేలా మేనిఫెస్టో తయారు చేశారన్నారు. రాష్ట్రంలో పరిపాలన గాడి తప్పిందని మంచి పరిపాలనను తీసుకొచ్చేందుకు కూటమి పనిచేస్తుందన్నారు. నియోజక వర్గంలోని ప్రతి ఒక్కరూ జమ్మలమడుగు ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణ రెడ్డిని, కడప పార్లమెంట్ అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డిని గెలిపించుకొని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో రావడానికి కృషి చేయాలని కోరారు.

## కాలజ్ఞాన సేవలో వైవియు ఉపకులపతి



బ్రహ్మంగారిమఠం, మేజర్ న్యూస్: త్రికాలజ్ఞాని జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వాముల వారిని వైఎస్ ఆర్ కడప జిల్లా యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య చిత్తా సుధాకర్ విశ్వవిద్యాలయ పరీక్షల నిర్వహణ అధికారి యన్.ఈశ్వర రెడ్డి దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు అనంతరం వారికి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు వీరి వెంట పూర్వపు మఠాధిపతుల కుమారులు దత్తాత్రేయ స్వామి,శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ముండ్లపాటి చంద్ర శేఖర్ అధ్యాపకులు రామకృష్ణ ఉన్నారు.

# అండగా ఉంటాం ఆదరించండి

## సుగవాసి ప్రసాద్ బాబు



వీరబల్లి ,మేజర్ న్యూస్ అన్నమయ్యజిల్లా రాజంపేట నియోజకవర్గం వీరబల్లి మండలం సోమవరం పంచాయతీ నందు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా తండ్రి సుగవాసి పాలకొండ్రా రాయుడును ఆదరించినట్టే మా అన్న సుగవాసి బాలసుబ్రమణ్యంను సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అలాగే ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి కి బిజెపి గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మండల నాయకుల తో స్థానిక నాయకులతో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ముందుగా సోమవరం పంచాయతీలో ఇంటిం టికి తిరిగి ప్రజలను అభ్యర్థించారు. ప్రజలలో విశేషమైన స్పందన లభిస్తుందని తిరిగీ తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడును మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవడం కోసం అందరం అహర్నిశలు కష్టపడదామని తెలిపారు.అరాచక వైసీపీ పాలనను తొందరలోనే ఇంటికి సాగనంపుతారని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన నడింగడ్డ మాలపల్లె, దండు వాండ్లపలె, వెలిచర్ల పల్లె, మంగళ పల్లె, సోమవారం వడ్డేపల్లె, కమ్మపల్లెలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరబల్లి టిడిపి మండల అధ్యక్షుడు బానుగోపాల్ రాజు, రెడ్డప్ప రెడ్డి, ఎర్రపరెడ్డి సురేంద్ర రెడ్డి, కల్లూరు రామ్మోహన్ రెడ్డి, సోమవారం గ్రామ నాయకులు నాగ సుబ్బయ్య నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి, రామ్మోహన్ నాయుడు, ఈశ్వర్ రెడ్డి, మట్టి గ్రామ సర్పంచ్ నాగార్జున చారి, సాంబయ్య సర్పంచ్ నేతి ఆంజనేయులు, మాజీ ఉప సర్పంచ్ భాస్కర్ రాజు, మహిళా అధ్యక్షులు నాగ సుబ్బమ్మ, పార్లమెంట్ కార్యనిర్వాహ కార్యదర్శి నేతి రమేష్ బాబు, ఎల్.జి.రమేష్ రాజు, మట్లి నాగభూషయ్య నాయుడు, గల్ఫ్ ఎన్ఆర్ఐ చాన్ భాష, ఆంజనేయులు రెడ్డి, సాయిరాంరాజు, బిజెపి నాయకులు నరేంద్ర, పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్ధి జరగాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి

## టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండీపల్లి రాంప్రసాద్ రెడ్డి, గడికోట ద్వారకానాథ్ రెడ్డి



రామాపురం మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకానాథ్ రెడ్డిలు అన్నారు. మండలం లోని కసిరెడ్డి గారి పల్లి పంచాయతీలోని కొత్త పల్లి. హరిజనవాడ. శివ శంకరాపురం. గువ్వల చెరువు. గ్రామాల్లో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కొత్తపల్లి శివశంకర పురం.హరిజన వాడ గువ్వల చెరువు గ్రామాల్లో మహిళలు ప్రజలు వారికి పూలమాలలు వేసి హారతులు ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గువ్వల చెరువు బస్టాండ్ లో వారు రోడ్డు షో నిర్వహించారు. ఈ రోడ్‌షోలో వారు మాట్లా డుతూ వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని తెలుగుదేశం పార్టీ కూటమి గెలుపు బాటలో నడిపించాలని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి. మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వైసీపీ ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. మద్య నిషేధం చేస్తామని చెప్పి, వాడవాడలా ఏరులై పారుతుందని ఆరోపించారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటువేసి రాయచోటి అసెంబ్లీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సైకిల్ గుర్తుకు. రాజంపేట బిజెపి పార్ల మెంట్ ఎంపీ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి. కమలం గుర్తుపై ఓటు వేసి రాజంపేట ఎంపీ అభ్యర్థిని నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. గడికోట ద్వారకనాథరెడ్డి మాట్లాడుతూ మా కుటుంబాన్ని ఆదరించినట్టే యువకులు ఉత్సాహవంతుడైన మండిపల్లె రాంప్రసాద్ రెడ్డినీ కూడా ఆదరించి సైకిల్ గుర్తుపై ఓటు వేసే భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు.

# ప్రజల ఆకాంక్షలకనుగుణంగా కూటమి మేనిఫెస్టో

పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే టీడీపీ కూటమి మ్యానిఫెస్టో రూపొందించడం జరిగిందని టీడీపీ కూటమి అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఉదయం పులి వెందుల పట్టణంలోని జండామాను వీధిలో టీడీపి కూటమి అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, ఆయన సతీమణి మారెడ్డి లతారెడ్డి పులివెందుల మున్సిపాలిటీ టీడీపీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారిరువురు ఇంటింటికి వెళ్లి సైకిల్ గుర్తు కు రెండు ఓట్లు వేసి పులివెందుల ఎమ్మెల్యే, కడప ఎంపీ అభ్యర్థులు బీటెక్ రవి, భూపేష్ రెడ్డి లను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. టీడీపీ ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే మ్యానిఫెస్టోలో ప్రకటించిన పథకాలను అమలు పరుస్తామని ప్రజల ఆకాంక్షలకు అనుగు ణంగా టీడీపీ కూటమి మ్యానిఫెస్టో రూపొందించడం జరిగిందని ఇది ప్రజల మ్యానిఫెస్టో అని ఆయన అన్నారు. కరపత్రాలలో పొందుపరి చిన మ్యానిఫెస్టో వివరాలను వారికి వివరించి రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి టీడీపీ పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ



అధ్యక్షులు అన్నారెడ్డి ప్రసాద్‌రెడ్డి, రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ మహబూబ్ బాషా, మాజీ పట్టణ అధ్యక్షులు మద్దూరు వెంకటరామిరెడ్డి, తూగుట్ల మధుసూదన్ రెడ్డి, షేక్ ఖాసీం వల్లి, నల్లగారి భాస్కర్ రెడ్డి, కొమెర నాగరాజు, జాఫర్, ఎర్రిపల్లె నారాయణరెడ్డి, రంగాపురం సుబ్బారెడ్డి, గంగాధర్ రెడ్డి, రహమతుల్లా, అజమతుల్లా, షేక్ సమద్, జనసేన ఉమర్, నాగిన్‌భాషా, సాయి, చిన్న, బాబావల్లి, సంజీవ, సాతుపాటి శ్రీను, అమర్నాథ్ రెడ్డి, రఘు, అమీర్ భాషా, లక్ష్మీదేవి, హరిప్రియ, రమీజా తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సకల జనుల సంక్షేమమే సీఎం జగన్ లక్ష్యం

## జడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి

రాజంపేట మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని సకల జనుల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నాడని జడ్పీ చైర్మన్. వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి కొనియాడారు. మండల పరిధిలోని ఎంజిపురం గ్రామపంచాయతీలో గల ఇసుకపల్లిలో ఎన్నికల ప్రచారాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ప్రచారం కోసం విచ్చేసిన జడ్పీ చైర్మన్ ఆకేపాటికి, వైఎస్ఆర్సిపి నాయకులకు స్థానిక గ్రామంలోని నాయకులు కార్యకర్తలు బాణాసంచా పేలుస్తూ, పూలు జల్లుతూ, గజమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి గడప గడపకు ఆకేపాటి వెళ్లి ఒకటి పార్లమెంట్ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి గారికి,రెండు అసెంబ్లీ అభ్యర్థి అయినా నాకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి, వేపించి అత్యదిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ అన్న చెప్పారంటే .. చేస్తారంతే అనే కొండంత నమ్మకం ప్రజల్లో ఉందని తెలియజేశారు. సంక్షేమంతోనే రాష్ట్రంలోని మహిళల్లో ఆర్థిక పరిస్థితులు మెరుగుపడ్డాయని అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి మీకోసం మీ పిల్లల భవిష్యత్తు కోసం 130 సార్లు బటను నొక్కారని గుర్తు చేశారు. జగనన్న కోసం మీరు ఎంపి అభ్యర్థికి ఒకసారి, ఎమ్మెల్యే అభ్యర్థి ఒకసారి వంతున రెండుసార్లు ఫ్యాన్ గుర్తుపై బటన్ నొక్కాలని కోరారు. ఈ కార్యక్రమంలో



వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ఆకేపాటి మురళి రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్ రెడ్డి, నాయకులు చొప్పా యల్ల రెడ్డి , పిసి యోగీశ్వర్ రెడ్డి, మదన గోపాలపురం, కే బోయినపల్లి ఎంపీటీసీ మధుబాబు, డి భాస్కర్ రాజు, టి వేణు గోపాల్ రెడ్డి ,బీ రామ మోహన్ నాయుడు,మాజీ ఎంపీటీసీలు బీ శేఖర్ రాజు,రెడ్డయ్య, కౌన్సిలర్ పి పెంచలయ్య నాయుడు, స్థానిక నాయకులు భరత్ రెడ్డి ,నారాయణ రెడ్డి,రాజా మోహన్ రెడ్డి, బాబు రెడ్డి, సుధాకర్ రెడ్డి ,సందీప్ రాజు, కొట్టం శ్రీను, పందెటి భాస్కర్ రాజు, కొండూరు రామరాజు, మిత్తికాయల రమణయ్య యాదవ్, గుర్రమ్మ యాదవ్, లాంగనూర్ సంజయ్, జోరోపల్లి భాస్కర్,పి. హరి,అంజి యాదవ్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అధికార పార్టీని గద్దె దించక తప్పదు

## బద్వేలు నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ రితేష్ రెడ్డి



బద్వేల్ మేజర్ న్యూస్ : ప్రజాస్వామ్య పాలనకు పెద్దపీట వేస్తూ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిన భారతదేశాన్ని అపహాస్యం పాలు చేసేందుకు కొన్ని ప్రాంతీయ పార్టీలు ప్రధానంగా వైఎస్ఆర్సిపి కంకణం కట్టుకొని నియంతృత్వ పాలనను రాష్ట్రంలో నెలకొల్పి నిస్సిగ్గుగా వ్యవహరిస్తూ కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ రితేష్‌రెడ్డి అన్నారు మంగళవారం స్థానిక మైదుకూరు రోడ్డులోని కుమ్మరి కొట్టాలు గుంతపల్లి, ఎస్సీ కాలనీ ప్రాంతాలలో విస్తృత ప్రచా రాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి నియంతృత్వ పాలనను ఎదిరించేందుకే బిజెపి జనసేనతో జతకట్టి టిడిపి పార్టీ ఎన్నికల బరిలో నిలిచిందని పొత్తులలో భాగం గా బద్వేలు అసెంబ్లీ నియోజకవర్గం బిజెపికి కేటాయించబడిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కమలం గెలుపు తవ గెలుపుగా భావించి పాటుపడాలని పిలుపు నిచ్చారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు శశిభూషణ్ రెడ్డి మాట్లా డుతూ బిజెపితో పొత్తు అంటే మైనార్టీలు బీసీలు తమకు దూరమవుతారని ప్రత్యర్థి పార్టీలు అసత్య ప్రచారం చేస్తున్న మడమ తిప్పని టిడిపి జనసేన ఎన్నికల బరిలో నిలిచి అసత్య ప్రచారాలను తిప్పికొడుతూ కమలం గెలుపు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అభ్యర్థి బొజ్జ రోషన్న మాట్లాడుతూ దశాబ్దాలుగా మైనార్టీలు బీసీలు తెలుగుదేశం పార్టీకి పెట్టని కోటగా ఉన్నాయని నేడు సార్వత్రిక ఎన్నికలలో కమలం పార్టీ తరపున తాను అభ్యర్థిగా నిలిచినప్పటికీ టిడిపి మైనార్టీ ఓట్లు తమ వెంటే ఉండడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు ఈ పరిణామమే రానున్న ఎన్నికలలో తన గెలుపును సునాయాసం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు జరగబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా కమలం గుర్తుపై నాకు ఓటెయ్యాలని అలాగే ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డి సైకిల్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు వెంగల్ రెడ్డి టిడిపి సీనియర్ నాయకుడు నరసింహ నాయుడు, స్టేట్ మైనార్టీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహబూబ్ బాషా (బిగ్ బాస్ ) రూరల్ పట్టణ అధ్యక్షుడు టీవీఎస్ రవికుమార్ రెడ్డి సింగసాని విజయ్ కుమార్ పోరుమామిళ్ల మాజీ సర్పంచ్ హబీబునిస తెలుగు మహిళా అధ్యక్షురాలు మాచుపల్లి లక్ష్మీదేవి బొజ్జ అరుణమ్మ బిజెపి జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు బొమ్మన విజయ్ జనసేన పార్టీ సమన్వయకర్త వాసవి రమేష్ జనసేన పార్టీ నాయకులు నందకిషోర్ తరుణ్ సురేంద్ర సాయి అనిల్‌కుమార్ వెంకట సుబ్బయ్య బిజెపి టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# టిడిపి గెలుపు అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనకరం

## రాష్ట్ర బిసి నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్

ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ : రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ గెలుపుతోనే అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగ కరం మాజి ఎంపిపి రాఘవ రెడ్డి, టిడిపి బీసీ నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్ తెలిపారు. మంగళవారం మండలంలోని సోములవారిపల్లె గ్రామపంచాయతీ నందు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి కి, ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలంటూ వారు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం అభివృద్ధి జరగాలంటే నంద్యాల వరదరాజు రెడ్డి గెలుపు అవసరం అన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీని ఆదరించి ఆ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సాంబశివుడు యాదవ్, చెక్క నాగేశ్వర రావు, పిల్ల కత్తుల వెంకటేష్, ఆదినారాయణ యాదవ్, బంగి శివ, సీతంపల్లి రమణ, ఈశ్వర్ రెడ్డి, గంగాధర్ యాదవ్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి న్యాయాన్ని గెలిపించండి : వై.ఎస్. సునీత



పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి న్యాయాన్ని గెలిపించాలని ఎన్నికల ప్రచారంలో వైఎస్ వివేక కుమార్తె వైయస్ సునీత రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక రోటరీ పురం, రిజిస్టర్ ఆఫీస్, ఇస్లాం పురం తదితర ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కడప లోక్ సభ కాంగ్రెస్ అభ్యర్థి అయిన వైయస్ షర్మిలను గెలిపించాలని కోరారు. వైయస్ వివేక ఆత్మకు శాంతి కలగాన్న, న్యాయం గెలవాలన్న కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి వైఎస్ షర్మిలను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో శివ ప్రకాష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు జగదీశ్వర్ రెడ్డి, బొనాల బాబు రెడ్డి ,బాబు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాజెక్ట్ ఎక్స్‌లో అన్నమాచార్య విద్యార్థుల ప్రతిభ



చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్: స్థానిక అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు బెంగళూరులోని ఎంవిజె కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన జాతీయస్థాయి ఎక్స్పోలో అన్నమాచార్య విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు 30000 వేల రూపాయల నగదును భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ చైర్మన్ డాక్టర్ ఎన్ సోమనాథ్ చేతుల మీదుగా నగదు బహుమతి అందుకున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు ఎక్స్పోలో దేశం నలుమూల నుంచి వివిధ ఇంజనీరింగ్ కళాశాలల నుంచి 150 ప్రాజెక్టులను ఇంజనీరింగ్ విద్యార్థులు ప్రదర్శించి వివరించగా అందులో కడప అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు పూజిత,పహద్ ఇంతియాజ్,ఆలీ,సుశాంత్ సింగ్ అనే విద్యార్థులు కళాశాల సివిల్ ఇంజనీరింగ్ అధిపతి శ్రీ చందన ఆధ్వర్యంలో డెవలప్మెంట్ ఆఫ్ సెల్ఫ్ క్లీనింగ్ సిమెంట్ మోటార్ మెయింటెనెన్స్ ఆఫ్ బిల్డింగ్ అండ్ ఎన్విరాన్మెంట్ పొల్యూషన్ అనే అంశంపై రూపొందించిన జాతీయస్థాయిలో మొదటి బహుమతిని సాధించిందని ఆయన వివరించారు. జాతీయస్థాయిలో ఇస్రో చైర్మన్ చేతుల మీదుగా బహుమతి అందుకోవడం పట్ల కళాశాల చైర్మన్ చొప్ప గంగిరెడ్డి తో పాటు ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ రెడ్డి తో పాటు అధ్యాపకులు ఆధ్యాత్మికత సిబ్బంది తదితరులు ఆ విద్యార్థులను అభినందించారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : జమ్మలమడుగు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 1986-1989 లో చదువుకున్న పూర్వ విద్యార్థుల నేడు చారిత్రాత్మక గండికోట లోని హరితా రెస్టారెంట్ లో సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సుమారు 35 సంవత్సరాల అనంతరం కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. వీరిలో చాలామంది ఉపాధ్యాయులుగా, ప్రధానోపాధ్యాయులుగా ఉన్నారు. అంతేగాక ఎవరు ఏ స్థాయిలో ఉన్నా మనమందరము ఇలా కలుసు కోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఒకరినోకరు కుశల ప్రశ్నలతో సంతోషంగా గడిపారు.అలాగే ఈ 35 సంవత్సరాల అనంతరం నాటి విద్యార్థినిలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించండి

### చదిపిరాళ్ల గోవర్ధన్ రెడ్డి



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : ఇండియా కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చదిపిరాళ్ల గోవర్ధన్ రెడ్డి ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు మంగళవారం నియోజకవర్గ పరిధిలోనిమైలవరం మండలం యం. కంబాలదిన్నె, బొగ్గులపల్లె, బోగాలకట్ట, తొర్రి వేముల, పెద్ద కొమర్ల, హనుమంతురాయుని పేట, బోదుపల్లె, నవాబుపేట, దుగ్గనపల్లె, గ్రామాలలో జమ్మలమడుగు నియోజకవర్గం ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి, కడప పార్లమెంట్ ఎన్డీయే కూటమి ఎంపి అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి తరుపున ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న చదిపిరాళ్ల గోవర్ధన్ రెడ్డి అన్నారు అనంతరం. గోవర్ధన్ రెడ్డి సమక్షంలో 25 కుటుంబాలు ఎన్డీఏ కూటమిలోకి ఆహ్వానించడం జరిగింది. రానున్న ఎన్నికల్లో ఆదినారాయణ రెడ్డికి కమలం గుర్తుకు, భూపేష్ సుబ్బారామిరెడ్డికి సైకిల్ గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి, వేయించి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్రకార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు నాగేశ్వరరెడ్డి ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

## చిన్నపాటి తగాదాలకు యువకుడు బలి



కమలాపురం, మేజర్‌న్యూస్: కమలాపురం పట్టణంలోని ఫక్కీరు వీధిలో రెండు గ్రూపులకు చెందిన యువకుల మధ్య మొదలైన చిన్నపాటి ఘర్షణ హత్యవరకు దారి తీసింది, మంగళవారం తెల్లవారు జామున ఘనీ కుటుంబంపై కొందరు యువకులు ముకుమ్మడిగా దాడి చేయడంతో ఘని కుమారుడు మహమ్మద్ అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. దాడిని అడ్డుకున్న తల్లిదండ్రులను సైతం గాయపర్చినట్లు తెలిసింది. రెండు గ్రూపులకు చెందిన యువకుల మధ్య మొదలైన చిన్న ఘర్షణలో మహమ్మద్ మరొక వర్గమునకు చెందిన ద్విచక్రవాహనంపై దాడి చేసినట్లు సమాచారం. దీనితో కోపోద్రిక్తుల్కైన అయిన యువకులు ఘని ఇంటిపైన దాడి చేసి హత్యకు పాల్పడ్డారు. ఈ విషయం తెలుసుకొని పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేశారు. డి.ఎస్.పి. షరీఫ్ మాట్లాడుతూ రెండు వర్గాల మధ్య జరిగిన ఘర్షణ వల్లె హత్య జరిగినట్లు ప్రాధమిక విచారణలో తేలిందన్నారు. మృతుని తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. విచారణను వేగవంతం చేసి నిందితులను త్వరలో పట్టుకుంటామని ఆయన తెలిపారు. అంతేకాకుండా నిందుతులను కఠినంగా శిక్షించి బ్కెండోవర్ కేసులు కూడా నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.రామక్రిష్ణారెడ్డి, ఎస్.ఐ. ఋషికేశవ రెడ్డి పాల్గొన్నారు.

# పుట్టా సుధాకర్ యాదవ్‌ను గెలిపించండి



ఖాజీపేట మేజర్‌న్యూస్: ఖాజీపేట మండలం రావు లపల్లె పంచాయితీ పరిధిలోని కుమ్మరావుపల్లె రావులపల్లె ఎస్సీ కాలనీ, రావులపల్లె గ్రామంలో పుట్టా వెంకటస్వామి యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మైదుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు తెదేపా మండల సమన్వయకర్త పుట్టా వెంకటస్వామి యాదవ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా పుట్టా వెంకటస్వామి యాదవ్ మాట్లాడుతూ భావి తరాల భవిష్యత్తు కోసం వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి ఎమ్మెల్యేగా పుట్టా సుధాకర్ యాదవ్‌ని గెలిపించి మైదుకూరు నియోజవర్గ అభివృద్ధికి తోడ్పాటు అందించవలసిందిగా ప్రజలను అభ్యర్థించారు. చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటు టిడిపి సైకిల్ గుర్తుపై వేసి మైదుకూరు నియోజకవర్గంను అభివృద్ధి చేకుందామని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి, గంగవరం ఆదినారాయణ రెడ్డి, గంగవరం సూర్య సుమన్ రెడ్డి,ఉప సర్పంచ్ దుగ్గిరెడ్డి లక్ష్మిరెడ్డి, లేవాకు నాగముణి రెడ్డి,నాగ శివ రెడ్డి,చంద్ర ఓబుల్ రెడ్డి, బుజ్జిరెడ్డి, దాసరి శ్రీనివాసులు, మాజీ డీలర్ రవి, దాసరి బాలకృష్ణ తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిస్సార్ అహ్మద్ సతీమణి ముమ్మర ప్రచారం



రామసముద్రం మేజర్‌న్యూస్: రామసముద్రం మండలం మదనపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అయినటువంటి నిస్సార్ అహ్మద్ సతీమణి, కుమారుడు రామసముద్రం దిగువ పేట ఎన్నికల ప్రచారంలో పర్యటిస్తూ 2024 సార్వత్రిక ఎన్నికల ప్రసార కార్యక్రమంలో భాగంగా డోర్ టు డోర్ తిరుగుతూ వైయస్సార్సీపి ప్రభుత్వం చేపట్టిన పథకాలను మరియు మరల కొత్తగా విడుదల చేసిన మేనిఫెస్టోను వివరిస్తూ గత చంద్రబాబు నాయుడు చేసిన మోసాలను వివరిస్తూ ప్రతి ఒక్కరూ జగన్మోహన్ రెడ్డి చేసిన సంక్షేమం ,అభివృద్ధిని చూసి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన నిస్సార్ అహ్మద్ ని మరియు రాజంపేట ఎంపీ అభ్యర్థి అయిన పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిని, అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ప్రతి గడపగడపకు తిరుగుతూ ప్రచారం చేశారు ఫ్యాను గుర్తుకే మీరు ఓటేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కుసుమకుమారి, జడ్పిటిసి సిహెచ్ రామచంద్ర రెడ్డి, మండల కన్వీనర్ నంది కిషోర్ రెడ్డి, పాలాబత్తుల సుబ్రహ్మణ్యం, మహబూబ్ బాషా, సచివాలయ కన్వీనర్ భాస్కర్, బాబా ,జబి భాష, సిహెచ్ ప్రకాష్, రహంతుల్లా, సోమశేఖర్,శివ, కృష్ణప్ప, మెకానిక్ వెంకటేష్, సమీ, టపాల్ మస్తాన్ , శేషాద్రి, శివ కృష్ణప్ప, అయ్యప్ప, శీన, కొమ్ము నారాయణస్వామి, గ్రామంలోఉన్న నాయకులు,యువత కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పరిశీలించిన ఎన్నికల ప్రత్యేక వ్యయ పరిశీలకులు

మొదటిపేజీ తరువాయి



ఎలెక్ట్రానిక్ మీడియా మానిటరింగ్ సెల్, ఎస్పెండెచర్ మానిటరింగ్ సెల్, సీజర్స్, సువిధ, గ్రీవిన్స్, రిడ్రెసల్ సెల్ మొదలైన విభాగాల సిబ్బంది నిర్వర్తిస్తున్న విధులను గురించి పవర్ పాయింట్ ప్రెసెంటిషన్ ద్వారా పరిశీలకులకు వివరించారు. కంట్రోల్ రూమ్ తోపాటు జిల్లా సీజర్స్ స్క్రీనింగ్ కమిటీ ద్వారా కూడా పట్టుబడిన నగదు, అర్నమెంట్స్ కు సంబందించిన ఆధారాలు సమర్పించి విచారణ, నిజ నిర్ధారణ అనంతరం అప్పగించడం జరుగుతోందన్నారు. కంట్రోల్ రూమ్ సేవలపై ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనా నిగం సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఎన్నికల నోడల్ అధికారులు, కంట్రోల్ రూమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


### పాస్ పోర్ట్ పోయినది

**పుల్లంపేట మండలం అప్పయ్య రాజుపేట చెందిన సయ్యద్ సభిహ భర్త సయ్యద్ మహమ్మద్ సుల్తాన్ అను నా యక్క R8526393 నెంబర్ గల పాస్ పోర్ట్ ఏప్రిల్ 12వ తేదీన అప్పయ్య రాజు పేట నుండి పుల్లంపేటకు వస్తుండగా మార్గమధ్యంలో పోయినది. కావున దయవుంచి దొరికినవారు క్రింది నెంబర్‌కు సమాచారం అందించగలరు. ఫోన్: 9553218773**

### లింకు దస్తావేజులు పోయినవి

తేది :- 06-07-2021వ తేదీన దస్తావేజు నెంబరు 6128/2021 గల మెయిన్ దస్తావేజుకు సంబంధించిన లింకు దస్తావేజుల వివరాలు.

1.దస్తావేజు నెం : 10219/2019 తేది:25-11-2019,కె.పార్వతి/యన్. సభీనాభాను.ఒరిజినల్:

2.దస్తావేజు నెం : 2427/2013 తేది:06-05-2013,యన్.సభీనా భాను/ కె.వెంకట ప్రసాద్. ఒరిజినల్:

3.దస్తావేజు నెం : 4225/2012 తేది :16-07-2012,కె.వెంకట ప్రసాద్/ యస్.బషీర్ ఒరిజినల్:

4.దస్తావేజు నెం: 5860/2011 తేది :11-05-2011,యస్.బషీర్/యస్. రవీంజాబి. ఒరిజినల్:

5.దస్తావేజు నెం:3596/2011 తేది:24-03-2011,యన్.రవీంజాబీ/ జె.జయ గోపాల్‌రెడ్డి.ఒరిజినల్:

6.దస్తావేజు నెం:2600/2011 తేది:05-03-2011,జె.జయ గోపాల్ రెడ్డి/,1.బద్రి చంద్రశేఖర్/2.ఎద్దుల ప్రసాద్ ఒరిజినల్:

పై కనబరచిన ఒరిజినల్ లింకు దస్తావేజులు పోయినవి.

దొరికినవారు క్రింది సెల్ నెంబరుకు తెలుపగరు. సెల్ నెం: 7893744646

ఇట్లు,
గుర్రంకొండ సబీనా భర్త గుర్రంకొండ జిలానీబాష,డోర్‌నెం.65/25,నాయబ్ సాబ్‌వీధి,రాయచోటి,అన్నమయ్యజిల్లా. ఆంధ్రప్రదేశ్.

## ఎం.ఆర్.పి. రేట్ల పై కూడా నిఘా పెట్టాం

### జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ నోడల్ అధికారి చంద్రనాయక్



రాజంపేట మేజర్‌న్యూస్ : ప్రభుత్వ మద్యం దుకాణాలలో మద్యం అమ్మకాల ఎం.ఆర్.పి రేట్లపై నిఘా ఉంచినట్లు అన్నమయ్య జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ టీం నోడల్ అధికారి చంద్ర నాయక్ పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం రాజంపేట అసెంబ్లీ పరిధి లోని పుల్లంపేట, ఆరవ పల్లి, నల్ల తిమ్మయ్య పల్లి గ్రామం లోని వివిధ ప్రభుత్వ మద్యం దుకాణాలను ఆయన ఆకస్మిక తనిఖీలు చేశారు. అనంతరం రాజంపేట టౌన్‌లో ఉన్న ఒక రెస్ట్రారెంట్,బార్‌ను కూడా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఇద్దరు వ్యక్తుల ను షాపుల వద్దకు ముందు గా పంపి రేట్ల ప్రకారం ఖచ్చి తంగా మద్యం విక్రయిస్తున్నారా ! లేదా! అని పరిశీలించినట్లు ఆయన తెలిపారు. పొరుగు రాష్ట్రం నుంచి వచ్చే మద్యం నియంత్రణ కోసం జిల్లా లోని చెక్ పోస్టులతో పాటు ప్రభుత్వ మద్యం దుకాణాలు ఆకస్మికంగా తనిఖీలు చేస్తూ ఎప్పటి కప్పుడు జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి తీసుకు వస్తున్నట్లు తెలిపారు. సంభందిత రిజిస్టర్‌ల ద్వారా నిల్వగల స్టాకును సిబ్బంది సహాయంతో నిశితంగా పరిశీలించారు. ఈ తనిఖీ లలో ఆయన వెంట డిప్యూటీ తహశీల్దార్ జయసింహ, ఎక్సైజ్ సబ్ - ఇన్స్ పెక్టర్ రామ కృష్ణ శాస్త్రి, పోలీస్ సబ్ - ఇన్స్ పెక్టర్ గాయత్రీ, జిఎస్‌టిఓ అధికారి హేమంత్ కుమార్‌తో పాటు టీం సభ్యులు సుధాకర్, విజయ్, రెడ్డి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే చర్యలు

### ఎన్నికల పరిశీలకురాలు కవిత మన్నికెరి



ములకలచెరువు, మేజర్‌న్యూస్ : తంబళ్లపల్లె తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం ఎన్నికల పరిశీలకురాలు కవిత మన్నికెరి ఎన్నికల వ్యయ పరి శీలకులు వైభవ్ శుక్ల తో కలిసి తంబళ్లపల్లె నియోజకవర్గం ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులతో ఎన్నికల ప్రవర్తన నియమావళి పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల నియమావళి క్షుణ్ణంగా పరిశీలించాల్సిన బాధ్యత ఎన్నికల అధికారులపై ఉందని అసెంబ్లీ ఎన్నికల పరిశీలకురాలు సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాల వద్ద పార్టీ నాయకుల చిత్రాలు లేకుండా చూడాలని అలాగే స్వతంత్రులకు సంబంధించిన గుర్తులు కూడా ఉండకూడదన్నారు. ఎన్నికల నిబంధనలపై విధులు కేటాయించిన ప్రతి అధికారిపై పూర్తి బాధ్యత ఉంటుందని నిష్పక్షపాతంగా వ్యవహరించాలని తెలిపారు. తంబళ్లపల్లె నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి పోటీ చేస్తున్న అభ్యర్థులు సహకరించాలని కోరారు ఈ సమస్యలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాఘవేంద్ర, ఏ ఆర్ ఓ బ్రహ్మయ్య, తాసిల్దార్ లు, ఎన్నికల అధికారులు, అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 70 లిక్కర్ బాటిళ్లు స్వాధీనం ఇద్దరి

పీలేరు మేజర్‌న్యూస్ : పీలేరు నియోజకవర్గం కలకడ మండలం ముడియం వారి పల్లికి చెందిన సైఫుల్ల అనే వ్యక్తి వద్దనుండి 40 లిక్కర్ బాటిల్స్, కడియాల చెరువుకు చెందిన సుధాకర్ వద్ద నుండి 30 బాటిల్లు స్వాధీనం చేసుకుని ఇద్దర్నీ అరెస్టు చేసినట్టు పీలేరు ఎసిబి శ్యాంప్రసాద్ మంగళవారం సాయంత్రం తెలిపారు. నిందితులిద్దరిని అరెస్టు చేసి రిమాండ్ తరలించామని ఈ దాడిలో ఎస్సైఈ దాడుల యందు లక్ష్మి నరసయ్య, సబ్ ఇన్స్పెక్టర్ మరియు సిబ్బంది యోగానంద గిరిబాబు, సుధాకర, సురేష్, రమేష్ జయ భాను, గంగా మహేశ్వరి పాల్గొన్నారు .



# అక్రమాలకు నిలువుగా బద్వేలు రెవిన్యూ శాఖ...!

### రికార్డులు తారుమారు చేస్తున్న వైనం - అడిగింది ఇస్తే చాలు అన్నీ జరుగుతాయి

బద్వేలు మేజర్‌న్యూస్: నియోజకవర్గ కేంద్రమైన బద్వేలు పట్టణంలో చెప్పుకోదగిన విద్యాసంస్థలు ఫ్యాక్టరీలు వంటి ఏ విధమైన ఉపాధి అవకాశాలు లేనప్పటికీ పట్టణం చుట్టుపక్కల విస్తారంగా ఉన్న డీకేటి పట్టాల వ్యాపారం స్థానికులు కొందరికి ఉపాధి మార్గంగా మారింది చూస్తూ ఉండగానే ఎందుకు పనికిరాని ఏ విధమైన విద్య అర్హతలు లేని కొంతమంది మాటలు చెప్పడంలో ప్రావీణ్యం ఉంటే చాలు రాత్రికి రాత్రే డీకేటి వ్యాపారంలో లక్షలు సంపాదించి కద్దరు చొక్కాలు వేసుకుని దర్జాగా తిరగడం పట్టణంలో మరికొంతమందికి ప్రేరణగా నిలిచింది డీకేటి పట్టాలు కొన్నవారి దగ్గర 10 శాతం అమ్మిన వారి దగ్గర 10 శాతం తీసుకుంటూ మొత్తం వ్యాపారంలో 25 శాతం తమ జేబులో వేసుకుని దర్జాగా తిరిగే బూదలారులు బద్వేలు పట్టణంలో ఎక్కడపడితే అక్కడ కనిపిస్తారు సదరు సంపాదించిన డబ్బుతో రెవిన్యూ శాఖలోని దిగువ స్థాయి అధికారులు ప్రధానంగా వీఆర్వోలను లోబరుచుకుని వారి ద్వారా అక్రమ భూదందాకు మార్గం సుగమం చేసుకుంటున్నారు. ఉదాహరణకు బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని చెన్నంపల్లి గ్రామ పొలం 1769/1 సర్వే నెంబర్ లో ఉన్న ప్లాట్ నెంబర్ 35 ప్రభుత్వం ఊటుకూరు గంగమ్మకు కేటాయించింది కాలక్రమేనా వారికి సంబంధించిన కైపు బాబురావు సదరు స్థలాన్ని లబ్దిదారుల అనుమతితో అభివృద్ధి చేసి బేస్ మటన్ నిర్మించి నిర్మాణ పనులు చేపట్టాలనుకున్నారు అయితే బద్వేలు రెవిన్యూ శాఖ ఈ తరహా అంశాలను ఆర్థిక ప్రయోజనాలుగా మార్చుకోవడంలో అందవేసిన చేయి కావడంతో ఆక్రమణదారులకు మద్దతుగా నిలవడంతో మొత్తం పరిస్థితి తిరగడబడింది వైసిపి నాయకులు వేణుగోపాల్ రెడ్డి, రాజారెడ్డి మరికొందరు సదరుసలం తమదేనని దౌర్జన్యంగా అక్రమ కట్టడం నిర్మిస్తున్న రెవిన్యూ అధికారులు ఏ విధమైన చర్యలు తీసుకోవడం లేదు ఎక్కువగా మాట్లాడితే జేబుదొంగలను వదిలి హంతకులను పట్టుకున్నట్టు డీకేటి నీకు ఎలా వచ్చింది అంటూ రెవిన్యూ నిబంధనలో వల్లే వేస్తున్నారు. ఆ తర్వాత విషయాన్ని పరిశీలిస్తే ఆక్రమదారుల నుండి భారీ ఎత్తున ముడుపులు రెవిన్యూ శాఖకు అందాయని అందరికీ తెలిసిన అంశమే తాను ఆర్డీవోగా పదవి బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఆర్డీవో ఆకుల వెంకటరమణ డీకేటి అమ్మకాల కొనుగోళ్లపై ఉక్కు పాదం మోపుతానని జబ్బులు చర్చి చెప్పిన అంశం స్థానికులు మరిచిపోక ముందే యధావిధిగా లోపాయకారి రెవిన్యూ కుట్రలకు తన వంతు మద్దతునిస్తూ ప్రోత్సహిస్తున్నారనేటువంటి అపవాదు కూడా బద్వేలు పట్టణంలో ప్రభలంగా ఉంది గతంలో సదరు రెవిన్యూ అధికారి కూల్చివేసిన స్థలంలోనే ఆక్రమణదారులు బహిరంగంగా నిర్మాణ పనులు చేపడుతున్న సంబంధిత శాఖ నుంచి ఏ విధమైన చర్యలు లేకపోవడం చూస్తే స్థానిక ప్రజలు అనుకుంటున్నది ఈ అంశంపై జిల్లా రెవెన్యూ అధికారులు సమగ్ర విచారణ జరిపి బాధ్యతలకు న్యాయం చేయకపోతే బద్వేలు రెవిన్యూ కుట్రలకు ఇప్పుడప్పుడే అడ్డుకట్టపడే అవకాశంలేదని స్థానికులు బహిరంగంగానే చెప్పుకుంటున్నారు.



## నీటి అవస్థలు పడుతున్న గిరి పుత్రులపై కనికరం లేదా!

### కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అన్వర్ అక్కల్ రెడ్డి పల్లె పంచాయతీ పరిధి లోని ఎస్టీ కాలనీ సందర్శించి, అక్కడ ఉన్న పరిస్థితులను చూసి చలించి పోయారు. ఎస్టీ కాలనీలో గత మూడు నెలల నుంచి మంచినీటి సదుపాయం లేక అవస్థలు పడుతున్న గిరి పుత్రులను చూసి ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.వైకాపా, టిడిపి ప్రభుత్వాలు దొందు దొందేనని, అలాగే పరిపాలనలో కూడా విఫలమయ్యాయని, ప్రజా సంక్షేమంలో పూర్తిగా వెనకబడిపోయాయని ఆయన పేర్కొన్నారు. కేవలం కొన్ని వర్గాల వారికే న్యాయం జరిగే విధంగా వారి పరిపాలన సాగిందని ఆయన అన్నారు. గత మూడు నెలల నుంచి నీరు లేక అవస్థలు పడుతున్న గిరిపుత్రులపై మీకు కనికరం లేదా అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు? వెంటనే ఇక్కడ ఉన్న గిరి పుత్రులకు నీటి సదుపాయం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే ప్రతి పేదవారికి సంక్షేమ ఫలాలు అందేలా, కనీస మౌలిక సదుపాయాలు అందేలా చేస్తుందని, కాబట్టి కాంగ్రెస్ పార్టీని ప్రతి ఒక్కరూ ఆదరించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమ పాలన జగనన్నతోనే సాధ్యం

### ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్ తనయుడు ఆబిద్



మదనపల్లె,మేజర్‌న్యూస్ : మదనపల్లి నియోజకవర్గం వైఎస్సార్సిపి అభ్యర్థి నిస్సార్ అహ్మద్ గెలుపు కోసం ఆయన తనయుడు యువ నాయకులు ఆబిద్ ప్రచారంలో పాల్గొంటున్నారు.ఇందులో భాగంగా సోమవారం రాత్రి కొత్తపల్లి పంచాయతీ,దండువారిపల్లిలో కన్వీనర్ మహేష్ బాబు ఆధ్వర్యంలో ఇంటికి వెళ్లి వైఎస్ఆర్సిపి అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆబిద్ మాట్లాడుతూ నిరుపేదల అభ్యున్నతి కోసం జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారికి అండగా నిలిచారన్నారు.సంక్షేమ పాలన యధావిధిగా కొనసాగాలంటే వైఎస్సార్సీపీని మరోసారి ఆదరించాలన్నారు.ఆనంతరం కన్వీనర్ మహేష్ బాబు మాట్లాడుతూ రాజంపేట పార్లమెంటుతో పాటు మదనపల్లి నియోజకవర్గం అభివృద్ధిలో ఎంపీ మిథున్ రెడ్డి పాత్ర అమోఘమన్నారు.వైఎస్సార్సీపి ప్రభుత్వం చేసిన మంచిని గుర్తు పెట్టుకుని త్వరలో జరుగబోవు ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్,ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రాటకొండ నవీన్, దండువారిపల్లి రమణ, దండువారిపల్లి దయాకర్ రెడ్డి,బోరింగ్ వెంకటేష్,కొత్త ఇండ్లు కన్వీనర్ హబీబ్, షమా, ఆయాజ్, వైసీపీ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## నేడు కార్మికుల దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం

ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ : నేడు కార్మిక దినోత్సవం పురస్కరించుకొని ప్రో మాక్స్ ఇంజన్ ఆయిల్, అలాగే ప్రొద్దుటూరు టూ వీలర్ బైక్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, రక్తదానం పై అవగాహన కొరకు బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నామని టూ వీలర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ యు అయూబ్ హుస్సేన్, ప్రో మాక్స్ ఇంజిన్ ఆయిల్ డీలర్ రాజేంద్ర పేర్కొన్నారు .మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో వారు విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రొద్దుటూరు టూ వీలర్ బైక్ మెకానిక్ అసోసియేషన్, ప్రో మాక్స్ ఇంజన్ ఆయిల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో నేడు మైదుకూరు రోడ్డు నందు గల ఎస్పీజీ చర్చ్ ఆవరణలోని క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ నందు రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని వివరించారు.

# ప్రజలకు మేలు చేసే ప్రభుత్వాన్ని మరోసారి ఎన్నుకోండి

## వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్.బి. అంజాద్ భాషా



కడప సిటి మేజర్‌న్యూస్: ప్రజలకు మేలు చేసే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని మరో సారి ఎన్నుకోవాలని ఆ పార్టీ కడప అసెంబ్లీ అభ్యర్థి ఎస్ బి అంజాద్ భాషా అన్నారు మంగళవారం 3వ డివిజన్ కార్పొరేటర్ సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గంలోని 3వ డివిజన్ రామాంజనేయ పురం ఎస్టీ కాలనీ రాముని గుడి వద్ద నుండి ఎన్నికల ప్రచారం మొదలు పెట్టిన కడప ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్.బి.అంజాద్ బాషా3వ డివిజన్ రామాంజనేయ పురం ఎస్టీ కాలనీ రాముని గుడి వద్ద నుండి గడప గడపకు వెళ్లి వైస్సార్సీపీ పార్టీ జగనన్న చేసిన రాష్ట్ర అభివృద్ధిని ప్రజలకు వివరించి మళ్ళీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేయించి వైస్సార్సీపీ ప్రభుత్వన్ని ఆకాండ మెజారిటీతో గెలుపించాలని కోరారు. ఎన్నికల సమయంలో మనంవేసే ఓటు ఒక నమ్మకాన్ని, ధైర్యాన్ని ఇవ్వాలి, భరోసా కల్పించేలా ఉండాలి. అలాంటి భరోసా వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలోనే ప్రజలకు కలిగింది. వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం అమలుచేసిన నవరత్న పథకాలతో ప్రతీ ఇంటా వెలుగులు ప్రసరించారు. అమ్మఒడి, జగనన్న విద్యాకానుకలు, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన, జగనన్న గోరుముద్ద, నాడు–నేడు వంటి పథకాలతో పేదకుటుంబాల చదువుకు భరోసా కలిగింది. వైయస్ఆర్ రైతు భరోసా కింద రైతన్నలకు ఏటా పెట్టుబడి సాయం ఠంచన్‌గా అందుతోంది. జగనన్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు కొనసాగేందుకు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కడప నియోజ కవర్గ వైయస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయనున్న ఎస్.బి.అంజాద్ బాషా కడప ఎంపీ వైయస్.అవినాష్ రెడ్డి ఫ్యాన్ గుర్తు పైన ఓటు వేసి ఆశీర్వదించాలని కోరానుఈ ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో నాయకులు, డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు, రాష్ట్ర చైర్మన్లు, డైరెక్టర్లు, నాయకులు, మండల అధ్యక్షులు,జిల్లా మరియు నగర అనుబంధ విభాగాల అధ్యక్షులు కమిటీ సభ్యు లు,మహిళా నాయకురాలు, అభిమానులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# మిట్స్ కళాశాలలో ఎక్లిటిక 2024 జాతీయస్థాయి సింపోజియం



కురబలకోట,మేజర్ న్యూస్ : అంగళ్ళు సమీపంలోని మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల)లోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగము వారు మంగళవారం జాతీయ స్థాయి సాంకేతిక సింపోజియం ఎక్లిటిక 2024 ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామ్ సింగ్,సైంటిస్ట్–జి,డీఆర్డీఓ , హైదరా బాద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఈయన మాట్లాడుతూ దేశంలో పేరు గాంచిన కేంద్ర ప్రభుత్వ సంస్థ డిఆర్డిఓలో గల ఉద్యోగ అవకాశాలు ఎలక్ట్రానిక్స్ విద్యార్థులకు మెరుగుగా ఉన్నాయని ప్రతి ఒక్కరు సాఫ్ట్వేర్ వైపు చూడ కుండ కమ్యూనికేషన్ రంగంలో రాణించాలన్నారు.ముఖ్యంగా ప్రభుత్వ రంగ సంస్థలు అయిన ఇస్రో,హెచ్ఏఎల్ వంటి సంస్థల లలో మెరుగైన పరిశోధన జరుగుతున్నాయన్నారు.ప్రస్తుతం జరిగేటటువంటి పరిశోధనల గురించి ప్రతిఒక్క ఇంజినీరింగ్ విద్యార్థి కూడా తెలుసుకోవాలని ఆయన అన్నారు.అంతే కాకుండా ప్రతి సంవత్సరం ఇస్రో మరియు డిఆర్డిఓలలో స్టూడెంట్స్‌కి కల్పిస్తున్నటువంటి ఇంటర్న్‌షిప్పుల గురుంచి విద్యార్థులకు వివరిస్తూ ఈ సదవకాశాలు ఉపయోగించుకోవాలని,ఇటువంటి సంస్థ యొక్క సర్టిఫికెట్స్ ఉద్యోగ అవకాశాలకు తోడ్పడతాయన్నారు.ఇలాంటి సంస్థలో ఒక్క ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ విద్యార్థులకే కాకుండా కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రిక ల్ విభాగాలకు సంబంధించిన విద్యార్థులకు కూడా అవకాశాలు చాలా ఉన్నాయని,అందరూ ఉపయోగించుకోవాలన్నారు.అనంతరం కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ మాట్లాడుతూ ఈ జాతీయ స్థాయి సాంకేతిక సింపోజియంకు దేశ నలుమూలల నుంచి సుమారు 200 మంది విద్యార్థులు టెక్నికల్ పేపర్ ప్రెజెంటేషన్ ఈవెంటులో ఇతర పోటీలలో పాల్గొనడానికి వచ్చారన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి ప్రోత్సహిం చిన కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరికి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్లకు కృతతలు తెలియజేసారు. కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ రాజశేఖరన్, కన్వీనర్స్ ధృబ జ్యోతి బోరా, దేవశిష్, నాగ శ్వేతా విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# టిడిపి తోనే ప్రజలకు మహర్దశ

## కొండారెడ్డికి ఘన స్వాగతం పలికిన జగన్



రాజుపాళెం,మేజర్‌న్యూస్: చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే ప్రజలకు అనుకున్న ప్రయోజనాలు కలుగుతాయని ప్రొద్దుటూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వరదరాజుల రెడ్డి తనయుడు నంద్యాల కొండారెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం కొట్టాల గ్రామంలో ఈదుల జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచార కార్యక్రమానికి విచ్చేసిన నంద్యాల కొండారెడ్డికి పూలమాలవేసి తప్పెట్లతో జగన్ ఘనంగా స్వాగతం పలికారు జరగబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా నంద్యాల వరదరాజులరెడ్డి, ఎంపీ అభ్యర్థిగా భూపేష్‌రెడ్డిలను సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు కొండారెడ్డి పిలుపునిచ్చారు మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం గ్యాస్ సిలిండర్లు పింఛన్ పెంపుదల అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తామన్నారు ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యుడు తోట మహేశ్వర్ రెడ్డి ఆ గ్రామ మండల టిడిపి నాయకుడు శివారెడ్డి, మాజీ సర్పంచులు కృష్ణారెడ్డి, ప్రతాపరెడ్డి, శ్రీనివాసుల రెడ్డి నాగయ్య నాయుడు టంగుటూరు ఖాదర్ బాషా హరిచంద్ర రెడ్డి నరసింహారెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# మహాకవి శ్రీశ్రీకి ఘన నివాళులు



రాజంపేట, మేజర్ న్యూస్ : ప్రముఖ విప్లవ కవి, సినీ గేయ రచయిత, అభ్యుదయ వాది మహాకవి శ్రీరంగం శ్రీనివాసరావు జయంతిని పురస్కరిం చుకొని తెలుగు భాషా సంరక్షణ సమితి జిల్లా సహాయ కార్యదర్శి గంగనపల్లి వెంకటరమణ, రాజంపేట మండల శాఖ అధ్యక్షులు బొట్టా రామచంద్రయ్య నాయుడు, ఉపాధ్యక్షులు బివి నారాయణరాజు తదితరులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. స్థానిక జౌళీ బజారులోని సరస్వతీ విద్యా మందిరంలో మంగళవారం సాయంత్రం శ్రీ శ్రీ జయంతి వేడుకలను తెలుగు భాషా సంరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గంగనపల్లి వెంకటరమణ మాట్లాడుతూ ఆంధ్ర సాహిత్య చరిత్రలో అభ్యుదయ కవితా మహాప్రస్థాన యుగకర్త శ్రీ శ్రీ అని అన్నారు. భావ కవిత్వానికి వ్యతిరేకంగా శ్రామిక వర్గ చైతన్యమే ఊపిరిగా రచనలు చేసిన శ్రీ శ్రీ గొప్ప అభ్యుదయవాది అని ఆయన పేర్కొన్నారు. బొట్టా రామచంద్రయ్య నాయుడు మాట్లాడుతూ 20వ శతాబ్దపు తెలుగు సాహిత్యాన్ని శాసించిన మహాకవి శ్రీశ్రీ అని పేర్కొన్నారు. తెలుగు సాహిత్యంలో కవితను నిర్వచించి కవితాత్మకంగా వర్ణించి అద్భుత సృష్టి చేసిన శ్రీ శ్రీశ్రీ కన్నా మించిన కవిలేరని ఆయన పేర్కొన్నారు. బివి నారాయణరాజు మాట్లాడుతూ శ్రీ శ్రీ అభ్యుదయ తెలుగు సాహిత్యానికి కవిత్వానికి ఆచార్య పాదులని, తెలుగు సాహిత్య నవ్య కవితా మహాశిల్పి శ్రీశ్రీ అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రియాంక ఉష తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలు తప్పక పాటించాలి

## ఎన్నికల పరిశీలకుడు కునాల్ సిల్కి



పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులందరూ ఎన్నికల కమిషన్ సూచించిన నియమ, నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని ఎన్నికల పరిశీలకుడు కునాల్ సిల్క్ అన్నారు. మంగళవారం స్థానిక ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయంలో అసెంబ్లీ స్థానానికి పోటీ చేసే అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యర్థులందరూ ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని ఈ విషయంలో ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని అన్నారు. అలాగే ఎక్కడైనా బ్యానర్స్ ప్రదర్శించాలన్న అనుమతి తప్పనిసరి తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ భవన సముదాయాల యందు ఎన్నికలకు సంబంధించిన పోస్టర్లను ప్రదర్శించకూడదన్నారు. అదే విధంగా ప్రైవేట్ భవనాల యందు ఉంచాలంటే తప్పకుండా వారి అనుమతి తీసుకోవాలన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పంపిణీ చేసే పాంప్లెట్ నందు తప్పనిసరిగా ఎన్ని పాంప్లెట్స్ ప్రింట్ చేశారు. అదే విధంగా ప్రింటింగ్ యాజమాన్యం పేరు కూడా ప్రింట్ చేయడంతో పాటు పాంప్లెట్ కాఫీని కూడా తమకు ఇవ్వాలన్నారు. సాధారణ ఎన్నికలు 2024 నియమావళి ప్రకారం సభలు అనుమతులకు ఇతర కార్యకలాపాల కోసం వచ్చే దరఖాస్తులను ఎన్నికల నియమాలు లోబడి అనుమతులు మంజూరు చేస్తుందని తెలిపారు. ఎన్నికల ప్రచార సభలకు, సమావేశాలకు అనుమతులు తీసుకోవాలని, నిబంధన లోబడి వెంటనే అనుమతులు మంజూరు వస్తుందని తెలిపారు. అలాగే ఎన్నికల ఖర్చు రూ.40 లక్షలు దాటకూడదని ఎన్నికలకు సంబంధించిన ఖర్చు పెట్టిన మొత్తానికి సంబంధించి ఒక రిజిస్టర్ నిర్వహిస్తూ ప్రతి ఒక్క ఖర్చును అందులో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి వెంకటేష్, పులివెందుల డిఎస్పి వినోద్ కుమార్, మున్సిపల్ కమిషనర్ వెంకటరమణారెడ్డి, శాసనసభకు పోటీ చేసే అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు జగన్‌ను నమ్మి మరోసారి మోసపోవద్దు : నంద్యాల వరదరాజుల రెడ్డి

ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ ప్రజలు జగన్‌ను నమ్మి మరోసారి మోసపోవద్దు స్థానిక టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన మండలంలోని కొత్తపల్లె పంచాయితీ టీచర్స్ కాలనీ కాలనీ వస్త్రభారతి న్యూ వస్త్రభారతి క్లాత్ మార్కెట్ల నందు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 5 సంవత్సరాల జగన్ పాలనలో ఏపీకి ఒరిగిందేమీ లేదన్నారు. ప్రజా వేదిక కూల్చివేత, అన్న క్యాంటీన్ల తొలగింపుతో ప్రారంభమైన పాలన ప్రజా వ్యతిరేకంగా సాగిందన్నారు. కావున రాష్ట్రంలో అరాచకపాలనను తరిమికొట్టి సైకిల్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, తెదేపా కడప పార్లమెంట్ సెక్రెటరీ సిద్ధారెడ్డి నాగమునిరెడ్డి, మాజీ కౌన్సిలర్ నూర్జహాన్, ప్రవీణ్ కుమార్ రెడ్డి, కొండయ్య, కట్టమిది రామకృష్ణారెడ్డి, మోహన్ రెడ్డి, దాదాపీర్, వస్త్రభారతి న్యూ వస్త్రభారతి క్లాత్ మార్కెట్ అసోషియేషన్ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్



చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, వియస్ ముక్తియార్, జనసేన నాయకులు పత్తి శివకళ్యాణ్, సుంకర మురళి పాల్గొన్నారు .

# కడప ఎంపీ అభ్యర్థి షర్మిలమ్మను గెలిపించుకుంటాం

## కాంగ్రెస్‌కు కడప పాస్టర్లల మద్దతు

కడప రూరల్,మేజర్‌న్యూస్: చట్టసభలలో క్రైస్తవుల స్వరం వినిపించాలంటే కడప పార్లమెంటు నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలమ్మను గెలిపించాలి అంటూ స్థానిక క్రైస్తవ నాయకుల ఆధ్వర్యంలో జయరాజు గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో క్రైస్తవ నాయకులు మాట్లాడు తూమోడీ హయాంలో ప్రస్తుతం దేశంలో క్రైస్తవులకు రక్షణ కొరబడిందని చర్చిలపై దాడులు జరుగుతున్నా పాస్టర్ల పక్షాన పట్టించుకునే నాథుడు లేదని వాపోయారు. మత ప్రచారం పేరుతో పాస్టర్లపై అక్రమ కేసులు బనాయిస్తున్నప్పటికీ వారిని ఆదరించే వారు లేరని అన్నారు. ఉదాహరణకు బిజెపి పాలనలో మణిపూర్‌లో క్రైస్తవులను ఊచ కోతలు కోసిన రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించక పోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇది ఇలాగే జరిగితే రాబోయే రోజుల్లో క్రైస్తవ్యంపై అరాచకాలు గోరాలు పెచ్చుపెరిగే ప్రమాదం పొంచి ఉందని క్రైస్తవులు ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు.ఈ పరిస్థితుల్లో క్రైస్తవుల కొరకు ఉన్నతమైన పార్లమెంట్‌లో మన క్షేమం కొరకు గళం విప్పే ప్రజాప్రతినిధి కావాలని ఆ సత్తా వైయస్ షర్మిలమ్మకే ఉందన్నారు. దైవ భక్తిపరుడును క్రీస్తు బాటలో నడిచిన మహనీయుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి తనయ షర్మిలమ్మ తండ్రికి తగ్గ కుమార్తెగా ఆయన ఆశయాలను పుణికి పుచ్చుకుని వైయస్సార్ మాదిరిగా ఆమె కూడా క్రైస్తవ లోకానికి ప్రియ పుత్రిక. షర్మిలను మన దేవుడే తన అంబులపొదిలో నుండి భారతదేశం, ఆంధ్ర ప్రదేశ్ లోని క్రైస్తవుల రక్షణ కొరకు ఇప్పుడు వదిలిన సంగతిని క్రైస్తవ ప్రపంచం తెలుసుకోవాలని సూచించారు. షర్మిలను నేపథ్యంగా తీసుకుంటే



వారిది దైవ కుటుంబమని ఆమె భర్త బ్రదర్ అనిల్ కుమార్ గొప్ప సువార్తికుడు గొప్ప ప్రవక్త అయిన అలాగే సువార్త పరిచర్య చేస్తూ వేలాది ప్రార్థన మందిరాలు నిర్మించడమే కాకుండా ఏసుక్రీస్తు ఆశీర్వాద పండగలు లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తు. జీసస్ చారిటబుల్ ఆధ్వర్యంలో దీన దినం జనసేవలో తరిస్తూ ఈ మంచి కార్యాలన్నీ బ్రదర్ అనిల్ షర్మిలమ్మ దంపతులు కలిసి చేస్తున్నట్లు తెలిపారు.వారిది దైవ కుటుంబం అని చెప్పడంలో ఏ మాత్రం అతిశయోక్తి కాదని కొనియాడారు. క్రైస్తవులు మైనారిటీలు కాదు మెజారిటీ అని నిరూపించుకోవాలన్నా, దేవుని రాజ్యాన్ని నిర్మించాలన్నా, దేవుని పరిపాలన రావాలన్న క్రైస్తవ సమాజంలోని ప్రతి ఒక్కరూ సహోదరి షర్మిలమ్మను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా స్థానిక సేవకుల సమక్షంలో షర్మిలమ్మకు తమ పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు జి ఈశ్వరయ్య, ఎస్ ప్రసాదరావు, ఏం.విజయ భాస్కర్, ప్రసాద్ రావు, డేవిడ్ రాజు శుభాఖర్, కృపాకుమార్, మోజెస్, మహేష్, స్వామి ధాస్ పాల్గొన్నారు.

## 38వ మేడే ను జయప్రదం చేయండి



బద్వేలు మేజర్‌న్యూస్: కార్మిక కర్షక ఐక్యత వర్ధిల్లాలి సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు మంగళవారం బద్వేల్ పట్టణంలో ఉన్న సుందరయ్య భవనం నందు 'మేడే' సందర్భంగా ప్రిపరేషన్ మీటింగు ఏర్పాటు చేయడం జరిగినది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గంతమ హక్కుల సాధన కోసం ప్రతిన బూని నినదించే రోజు మేడే ప్రస్తుతం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తూ బడా పెట్టుబడిదారులకు సంపదనంతా దోచి పెడుతున్నాయి పాలకవర్గాలు ప్రభుత్వ రంగం నిర్వీర్యం చేయబడుతోంది ప్రపంచవ్యాప్తంగానే మితవాద శక్తులు, మతోన్మాదులు చెల రేగుతున్నారు నిరుద్యోగం పేదరికం దారిద్యం తాండవిస్తున్నాయి ప్రత్యేకించి మన భారతదేశంలో ప్రభుత్వ రంగ సంస్థలు కారు చౌకగా కార్పోరేట్ సంస్థలకు తాకట్టు పెట్టబడుతున్నాయి. ప్రజాస్వామ్య హక్కులు ఖూనీ చేయబడుతున్నాయన్నారు. ప్రశ్నించిన వారిని దేశద్రోహులుగా ముద్ర వేసి జైల్ల లో కుక్కుతున్నారు. మహిళలు,దళితులు మైనార్టీలపై విచ్చలవిడిగా దాడులు పెరుగుతున్నాయి. రోజురోజుకీ ప్రజల కొనుగోలు శక్తి పడిపోతున్నది. నిత్యవసర సరకుల ధరలు అడ్డు, అదుపు లేకుండా పెరుగుతున్నాయి. దేశంలో ఆకలి బాధలు పెరుగుతున్నాయి. మరోవైపు ధనవంతులు మరింత ధనవంతులుగా మారుతున్నారు, ప్రస్తుతం భారతదేశాన్ని పట్టిపీడిస్తున్న మతోన్మాదుల ఉచ్చు నుండి భారతదేశాన్ని కాపాడుకోవాలి కార్మిక వర్గ దినోత్సవం మేడే సందర్భంగా కార్మిక వర్గం ప్రతిన బూనాలని, పిలుపునిచ్చారు. సమావేశంలో మున్సిపల్ నాయకులు శివకుమార్ హరి శ్యామ్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని నాయకులు నాగార్జున అంజి,హమాలీ నాయకులు తిరుపతయ్య, బిల్డింగ్ నాయకులు రాజగోపాల్ బాలస్వామి శ్రామిక మహిళానాయకురాలు అనంతమ్మ మోక్షమ్మ ,మస్తాన్ బి, బాలమ్మ, కమల్ బి,కైరున్ బి,వృత్తిదారుల. నాయకులు సుబ్బరాయుడు చెప్పలి సుబ్బరాయుడు ఆటో యూనియన్ నాయకులు నాయబ్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డివిఈఓ శ్రీనివాసరెడ్డి పదవీ విరమణ



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ జిల్లా ఓకేషనల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి మంగళవారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా స్థానిక కొర్రపాడు రోడ్డు లోని శ్రీ చక్ర పంక్షన్ హాల్ నందు జూనియర్ కాలేజి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఇంటర్మీడియట్ ఆర్జేడీ రవి మాట్లాడుతూ శ్రీనివాసరెడ్డి కళాశాలల అభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి ఎంత గానో కృషి చేశారన్నారు. కళాశాలల యాజమాన్యాలకు ఆయన అందించిన సహకారం మరువలేనిదన్నారు. ప్రభుత్వ ఉద్యోగికి పదవీవిరమణ తప్పనిసరి అన్నారు. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తనను సత్కరించిన కళాశాలల యాజమాన్యాలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ జూనియర్ కాలేజి అసోసియేషన్ ప్రెసిడెంట్ త్రివిక్రమ్ రెడ్డి, జమ్మలమడుగు జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ జయ సుబ్బారెడ్డి, రిటైర్డ్ ఆర్ఐఓ రమణ రాజు, పలువురు జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

## మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ

### ఆర్.వై.ఎస్ రేగడి ప్రసాద్ కుమార్



మదనపల్లె,మేజర్‌న్యూస్ : మహిళల స్వయం ఉపాధి కార్యక్రమాలకు రాయల్ యూత్ సొసైటీ అండగా వుంటుందని, నిరంతర శిక్షణ కార్యక్రమాల ద్వారా మహిళల నైపుణ్యాన్ని గుర్తించి వారికి తగిన విధంగా శిక్షణ ఇచ్చి ప్రోత్సహించడం జరుగుతుందని రాయల్ యూత్ సొసైటీ అధ్యక్షులు రేగడి ప్రసాద్ కుమార్ తెలియజేశారు.ఇందులో భాగంగా శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు రేగడి ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా కుట్టు మిషన్లు,మేకప్ కిట్లు అందుకున్నారు.ఈ సందర్భంగా రాయల్ యూత్ సొసైటీ అధ్యక్షులు రేగడి ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ స్థానిక తారకరామ థియేటర్ పక్కన వున్న రాయల్ యూత్ సొసైటీ కార్యాలయంలో ప్రారంభించిన స్కిల్ డెవలప్మెంట్ సెంటరులో మహిళలకు టైలరింగ్,బ్యూటీషియన్,మగ్గం,జూట్ బా,మ్యాట్స్, పేపర్ ప్లేట్ మేకింగ్,కంప్యూటర్ స్కిల్స్ పై శిక్షణ ఇవ్వడంతోపాటు,ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు.రాయల్ యూత్ సొసైటీ, వర్ష ఇండస్ట్రీస్ సంయుక్త ఆధ్వర్యంలో మహిళలు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా శిక్షణ పూర్తి చేసుకున్న వారికి కుట్టు మిషన్లు,మేకప్ కిట్స్ పంపిణీ చేశామని వెల్లడించారు.ఈ రాయల్ యూత్ సొసైటీ అధ్యక్షులు రేగడి ప్రసాద్ కుమార్,రాయల్ యూత్ సొసైటీ మహిళ వెల్ఫేర్ సొసైటీ జనరల్ సెక్రెటరీ లక్ష్మి సౌజన్య,ట్రెజరర్ సుంకర రామచంద్ర,రాయల్ యూత్ సొసైటీ మేనేజింగ్ డైరెక్టర్ గుల్నాజ్,చంద్ర శేఖర్,అశోక్,రవళి,మానస,కల్పన,భువన పాల్గొన్నారు.

## మేనిపెస్టో పేద మధ్య తరగతి కుటుంబాలకు బంగారు భవిష్యత్తు కు పునాదులా ఉన్నాయి.... మాదాసు మురళీ




ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ తెలుగుదేశం, జనసేన పార్టీలు బిజెపి సలహాలతో విడుదల చేసిన మేనిపెస్టో పేద మధ్య తరగతి కుటుంబాలకు బంగారు భవిష్యత్తుకు పునాదులా ఉన్నాయి అని జనసేన పార్టీ నాయకులు మాదాసు మురళీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ ఉమ్మడి టీడీపీ,జె ఎస్ పి పార్టీ మేనిపెస్టో బి.సి లకు బి.సి ప్రతేక. రక్షణ చట్టం కల్పించడం తో పాటు వారి అభివృద్ధి కి బి.సి.సబ్ ప్లాన్ కింద నిధులు కేటాయించడం వారి అభివృద్ధి కి సోపానం అన్నారు. మహిళా ఉద్యోగులకు హాస్టల్ వసతి, ఆడబిడ్డ నిధి కింద ప్రతి నెల 1500, దీపం పథకం కింద 3 గ్యాస్ సిలిండర్ లు ,తల్లికి వందనం తో పాటు ఉచితంగా బస్ ప్రయాణం వంటి పథకాలు మహిళలను మహారాణులు చేసేవిధంగా ఉన్నాయన్నారు. రైతులకు ఏడాదికి 20000 రూపాయలతో పెట్టుబడి, పాడి పరిశ్రమలకు ప్రత్యేక రుణాలు సాయం, వృద్ధుల దివ్యంగుల పెన్షన్లను పెంచడం వారికి చేయూత ఇచ్చినట్లు ఉందన్నారు,ఉద్యోగులకు ఐ ఆర్ నిరుద్యోగులకు నిరుద్యోగ భృత్తి కల్పించడం వంటి తో పాటు పేదలకు ఇళ్ల పట్టలు కేటాయించడం చూస్తుంటే అన్ని వర్గాలకు న్యాయం చేసినట్లు ఉందన్నారు.

## ఉమ్మడి అభ్యర్థుల గెలుపు కోసం భువనేశ్వరి సత్య ప్రచారం

మదనపల్లె,మేజర్ న్యూస్ : ఉమ్మడి పార్టీల రాజంపేట ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి,మదనపల్లె నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా గెలుపు కోసం మదనపల్లె పట్టణం,నీరుగట్టువారిపల్లెలో బిజెపి నాయకులు భువనేశ్వరి సత్య ఆధ్వర్యంలో ముమ్మర ప్రచారం నిర్వహించారు. మంగళవారం 3వ వార్డు పరిధిలోని మునెప్ప కాలనీ,జన్మభూమి కాలనీ,వీవర్స్ కాలనీలో బిజెపి,తెలుగుదేశం,జనసేన పార్టీ నాయకులతో కలిసి ఆయన ఇంటిటా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా భువనేశ్వరి సత్య మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మూడున్నర సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి సమర్ధవంతమైన పాలన అందించారన్నారు.ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కిరణ్ కుమార్ రెడ్డి దృష్టికి చేనేత సమస్యలు తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.మే 13న జరిగే ఎన్నికల్లో కిరణ్ కుమార్ రెడ్డికి కమలం గుర్తుపై,షాజహాన్ బాషాకి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో శంకర్ రెడ్డి, శ్రీకాంత్, బి.సుబ్బురాం, డి.నాగరాజు, కె.శ్రీనివాసులు, గోకుల్, బాబు, పురుషోత్తం, చిన్న, రవి, పండు, శివ ఉమ్మడి పార్టీల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్ పాలనకు మరో అవకాశం కల్పించండి

ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ : ఏపీలో మరోకసారి సంక్షేమ జగన్ పాలనకు అవకాశం కల్పించాలని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి కుమార్తె రాచమల్లు పల్లవి తెలిపారు. మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కడప పార్లమెంట్ అభ్యర్థి వైయస్.అవినాష్ రెడ్డికి, ప్రొద్దుటూరు శాసనసభ అభ్యర్థి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డికి మద్దతుగా 35వ వార్డు లో ఆమె మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ జగనన్న అందించిన సంక్షేమ పథకాలను, రాచమల్లు ప్రొద్దుటూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన తీరును ప్రతి గడపలో వివరిస్తూ ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి,వేయించిన అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, రాచమల్లును గెలిపించి, ప్రొద్దుటూరు అభివృద్ధిని కొనసా గిద్దామని పిలుపునిచ్చారు.